


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :102 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 17 డిసెంబర్ 2024 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE :102 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 17 DECEMBER 2024 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## సచివాలయంలో ముగిసిన చంద్రబాబు, పవన్ భేటీ

- పోలవరం ప్రాజెక్టును సందర్శించిన చంద్రబాబు
- పోలవరం నుంచి చంద్రబాబు రాగానే వెళ్లి కలిసిన పవన్
- సచివాలయంలో దాదాపు 40 నిమిషాల పాటు సమావేశం



పెన్ పవర్ డెస్క్:ఏపీ సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సచివాలయం లో భేటీ అయ్యారు. చంద్రబాబు పోలవరం పర్యటన ముగించుకుని రాగానే, ఆయనను పవన్ వెళ్లి కలిశారు. చంద్రబాబు, పవన్ మధ్య సమావేశం దాదాపు 40 నిమిషాల పాటు సాగింది. తన సోదరుడు నాగబాబుకు మంత్రి పదవిని ఇవ్వడంపై పవన్... సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపినట్టు తెలుస్తోంది. నాగబాబు ప్రమాణస్వీకారం అంశంపైనా చర్చించినట్టు

వివరాలు 2లో..




# చైనాలోని త్రీ గోర్జెస్ కంటే పోలవరం మెరుగైన ప్రాజెక్టు



- పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సీఎం చంద్రబాబు
- ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టును పరిశీలించిన ముఖ్యమంత్రి
- అధికారులు, ఇంజినీర్లతో సమీక్ష
- నిర్మాణ పనులపై దిశానిర్దేశం
- రాష్ట్రానికి పోలవరం గేమ్ చేంజర్ అవుతుందని ధీమా

పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు పోలవరం ప్రాజెక్టును సందర్శించిన అనంతరం అధికారులు, ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్ కంటే పోలవరం మెరుగైన ప్రాజెక్టు అని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం 2014-19 మధ్య రాత్రింబవళ్లు శ్రమించామని తెలిపారు. ఒకేసారి 32 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి వరల్డ్ రికార్డు సృష్టించామని చంద్రబాబు వెల్లడించారు. గతంలో డయాఫ్రం వాల్ ను 414 రోజుల్లో పూర్తి చేశామని అన్నారు. జర్మనీకి చెందిన బాయర్ సంస్థ డయాఫ్రం వాల్ నిర్మించిందని వివరించారు. 2014-19 మధ్య 72 శాతం పనులు పూర్తి చేశామని చెప్పారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక కాంట్రాక్టర్ ను మార్చేసి, ప్రాజెక్టును నాశనం చేశారని విమర్శించారు. రివర్స్ టెండరింగ్ తో పోలవరం డ్యామ్ ను గోదాట్లో కలిపేశారని మండిపడ్డారు. పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్ల వంటివని చంద్రబాబు అభివర్ణించారు. పోలవరం పూర్తయితే రాష్ట్రానికి గేమ్ చేంజర్ అవుతుందని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే 7 లక్షల ఎకరాలతో కొత్త ఆయకట్టు వస్తుందని తెలిపారు. 23 లక్షల ఎకరాల భూమి స్థిరీకరణ చెందుతుందని పేర్కొన్నారు. పోలవరం ద్వారా విశాఖ పారిశ్రామిక అవసరాలు కూడా తీరతాయని చెప్పారు.

## పోక్సో కేసులో వైసీపీ నేత చెవిరెడ్డికి హైకోర్టులో చుక్కెదురు



- బాలికపై అత్యాచారం వార్తలను సోషల్ మీడియాలో ప్రసారం చేసిన ఆరోపణలపై చెవిరెడ్డిపై కేసు
- విచారణను 24కు వాయిదా వేసిన హైకోర్టు
- అరెస్ట్ నుంచి రక్షణ కల్పించలేమని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## అమిత్ షాకు చేతకాకుంటే 1.25 కోట్ల సోదరీమణులకు అప్పగించాలి



- అమిత్ షా తప్పుకోవాలన్న అరవింద్ కేజ్రీవాల్
- మహిళలకు అప్పగిస్తే ఢిల్లీ సమస్యలను సరి చేస్తారని వ్యాఖ్య
- కేంద్రం ద్రవ్యోల్బణం పెంచుకుంటూ పోతుంటే, తాము ఉచితంగా ఇస్తున్నామన్న కేజ్రీవాల్

పెన్ పవర్ డెస్క్:ఢిల్లీని మేనేజ్ చేయడం మీకు చేతకాకుంటే ఆ విషయాన్ని అంగీకరించి తప్పుకోవాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఆమ్

వివరాలు 2లో..

## ఏపీలో నేడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన

- మంగళగిరి ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవం
- హాజరుకానున్న రాష్ట్రపతి ముర్ము
- ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న ఏపీ గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్



పెన్ పవర్ డెస్క్: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము (డిసెంబరు 17) ఏపీలో పర్యటించనున్నారు. ఉదయం 11.30 గంటలకు రాష్ట్రపతి ముర్ము విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్టుకు రానున్నారు. మంగళగిరిలోని ఆలిండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్

వివరాలు 2లో..

## 103 ఎకరాల్లో ఏపీ అసెంబ్లీ నిర్మాణం

- సీఎం చంద్రబాబు నేతృత్వంలో 43వ సీఆర్డీఏ సమావేశం
- రాజధాని నిర్మాణాలకు సీఆర్డీఏ ఆమోదం
- రాజధాని నిర్మాణానికి రూ.62 వేల కోట్లు ఖర్చవుతుందన్న మంత్రి నారాయణ



పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఈ సాయంత్రం 43వ సీఆర్డీఏ సమావేశం జరిగింది. రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీఆర్డీఏ సమావేశం వివరాలను మంత్రి నారాయణ మీడియాకు తెలిపారు. రాజధాని నిర్మాణాలకు సీఆర్డీఏ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. ఏపీ అసెంబ్లీని 103 ఎకరాల్లో భారీ స్థాయిలో నిర్మించాలని నిర్ణయించినట్టు తెలిపారు.. అసెంబ్లీ సమావేశాలు లేనప్పుడు ప్రజలకు ప్రవేశం కల్పించి, టవర్ పై నుంచి అమరావతి నగరం మొత్తం చూసేలా డిజైన్ చేస్తున్నామని చెప్పారు. రూ.24,276 కోట్లతో

వివరాలు 2లో..

## సజ్జల భార్గవరెడ్డికి హైకోర్టులో స్వల్ప ఊరట

- సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన కేసు
- కేసులను కొట్టివేయాలని కోరుతూ భార్గవరెడ్డి పిటిషన్
- రెండు వారాల పాటు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించిన హైకోర్టు

వివరాలు 2లో..



పెన్ పవర్ డెస్క్: వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కుమారు డు సజ్జల భార్గవరెడ్డికి ఏపీ హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. భార్గవరెడ్డిపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని

## లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ ఆందోళన.. అసెంబ్లీ వాయిదా



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ అసెంబ్లీ మంగళవారానికి వాయిదా పడింది. సభలో టూరిజంపై చర్చ జరుగుతుండగా లగచర్ల ఘటనపై చర్చించాలని బీఆర్ఎస్ పట్టుబట్టింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. ఆందోళనల మధ్య సభను మంగళవారానికి వాయిదా వేశారు స్పీకర్. దీంతో అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసనలు చేపట్టారు. బీఏసీ సమావేశం అనంతరం ప్రారంభమైన సభలో బీఆర్ఎర్

వివరాలు 2లో..

## హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోలేదు.. వరదల వల్ల అమరావతిలో పెట్టుబడులు పెట్టటం లేదు

పెన్ పవర్ డెస్క్:రియల్ ఎస్టేట్ పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోలేదని మీడియా చిట్ చాట్ లో భాగంగా అన్నారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ పడిపోయిందని, అమరావతికి పెట్టుబడులు వెళ్తాయనే చర్చలు నడుస్తున్న సందర్భంగా పొంగిలేటి వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. చంద్రబాబు రాగానే రియల్ ఎస్టేట్ అమరావతికి పోతుంది అనేది ప్రచారం మాత్రమేనని కొట్టి పడేశారు. అమరావతి లో వరదల వల్ల ఏపీకి ఇన్వెస్ట్మెంట్ వెళ్లే పరిస్థితి లేదని అన్నారు. వరదల వల్ల పెట్టుబడులు పెట్టే వారికి భయం పట్టుకుందని, అదే సందర్భంలో హైదరాబాద్, - బెంగుళూరుకు ఇన్వెస్టర్లు వస్తున్నారని తెలిపారు. హైడ్రా భయం ప్రజల్లో ఏమాత్రం లేదని, మొదట్లో తప్పుడు ప్రచారం జరిగినా ఇప్పుడు ప్రజలకు నిజం తెలిసిందని అన్నారు.

వివరాలు 2లో..



## శ్రీకాకుళం జిల్లాలో హత్యా రాజకీయాలకు స్థానం లేదు

- పలాసలో టీడీపీ నేత హత్యకు కుట్ర పన్నారన్న అచ్చెన్నాయుడు
- కుట్ర వెనుక ఎవరున్నా చర్యలు తప్పవని హెచ్చరిక
- వైసీపీ హయాంలో హత్యా రాజకీయాలను ప్రోత్సహించారని విమర్శ



పెన్ పవర్ డెస్క్:శ్రీకాకుళం జిల్లా పలాసలో టీడీపీ నేత హత్యకు కుట్ర పన్నారని మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. వైసీపీ హయాంలో ఐదేళ్ల పాటు హత్యా రాజకీయాలను ప్రోత్సహించారని... అధికారాన్ని కోల్పోయినా అదే పద్ధతిని కొనసాగిస్తున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. టీడీపీ నేత హత్య కుట్ర వెనుక ఎంతటివారు ఉన్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లాలో హత్యా రాజకీయాలకు స్థానం లేదని చెప్పారు.

## ఎడిటర్ వ్యూ

# 52 శాతం మంది పురుషులకు గృహహింస

బెంగళూరు ఇంజినీర్ అతుల్ సుభాష్ తన భార్య, అత్తమామల వేధింపులతో విసిగిపోయి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు అతుల్ సుభాష్ సుమారు గంటన్నర వీడియో తీసి పోస్ట్ చేశాడు. అంతే కాకుండా 24 పేజీల సూసైడ్ నోట్‌ను కూడా వదిలిపెట్టాడు. అతుల్ సుభాష్‌కు న్యాయం చేయాలంటూ సోషల్ మీడియాలో ఇప్పుడు డిమాండ్ వినిపిస్తోంది. అతుల్ సుభాష్ ఆత్మహత్య లా అండ్ ఆర్డర్, సమాజంలో పురుషుల పట్ల ద్వంద్వ వైఖరిని బహిర్గతం చేసింది. అతుల్ సుభాష్‌పై అతని భార్య చాలా తప్పుడు కేసులు పెట్టింది. అతుల్ ఇలాంటి ప్రమాదకరమైన చర్య తీసుకునేంత మేరకు తనను బలవంతం చేశారు. ఈ కేసు తర్వాత, పురుషులపై అఘాయిత్యాలపై సోషల్ మీడియాలో స్వరాలు లేవనెత్తాయి. భారతదేశంలో ఇది మొదటి కేసు కాదు, ఇంతకు ముందు కూడా చాలా మంది పురుషులు ఇలాంటి హింసకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు.బెంగళూరు టెకీ ఉద్యోగి అతుల్ సుభాష్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అతని భార్య, అత్త, బావమరిదిని ప్రయాగ్‌రాజ్‌లో పోలీసులు అరెస్టు చేశారు. భార్య వేధింపులు భరించలేక 24 పేజీల లేఖ రాసి ఆత్మహత్య చేసుకున్నాడు.భార్య వేధింపులు భరించలేక బెంగళూరు టెకీ అతుల్ సుభాష్ ఆత్యహత్య కేసు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. అతుల్ భార్య నిఖితా సింఘానియాతోపాటు ఆమె తల్లి, సోదరుడుని కూడా పోలీసులు అరెస్టు చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడ కోర్టులో హాజరుపరిచి జ్యూడీషియల్ కస్టడీకి తరలించారు. బెంగళూరుకి చెందిన అతుల్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకోవడం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తన భార్య వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నానని 24 పేజీల లేఖను రాసి అతుల్ చనిపోయాడు. తప్పుడు కేసులతో భార్యలు వేధిస్తే.. భర్తలకు చనిపోవడం తప్ప మరొక దారి లేదని వాపోయాడు. భర్త ఉద్యోగం చేయకపోయిన జాబ్ చేస్తున్న భార్యకు భరణం ఇవ్వాలని తన బాధను వ్యక్తపరిచాడు. మొదట కోటి రూపాయిలు ఇవ్వాలని అతుల్ భార్య డిమాండ్ చేసిందని ఆ తర్వాత రూ.3 కోట్లు ఇవ్వాలని డిమాండ్చేసిందని లేఖలో వెల్లడించాడు. చివరకు తన కొడుకును చూడటానికి కూడా రూ.30 లక్షలు డిమాండ్ చేసిందని అతుల్ ఆందోళన చెందాడు. కొందరు మహిళలు ఇలానే మగాళ్లను వేధించి వారి కన్నీటి చుక్కలతో డబ్బు పోగేసుకుంటున్నారని అతుల్ బాధపడ్డాడు.తన భార్య వేధింపులు భరించలేక నెల రోజులు ముందు నుంచే ఆత్మహత్య చేసుకోవడానికి ప్లాన్ చేశాడు. తన క్రెడిట్ కార్డు బిల్లులు, ఆఫీస్ వర్క్ అన్ని కూడా పూర్తి చేసి ప్లాన్ ప్రకారం ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో పోలీసులు భార్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీంతో ఆమె తప్పించుకుని తిరుగింది. చివరకు పోలీసుల చేతికి చిక్కింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 అందరికీ సమాన హక్కులు కల్పిస్తోంది. కానీ చాలా సందర్భాలలో భారతదేశంలో అలా జరగదు. ఉదాహరణకు, మనం శాంతిభద్రతల గురించి మాట్లాడినట్లయితే, పోలీసులు, న్యాయవ్యవస్థ పురుషుల కంటే మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి. దీనికి చాలా ఆధారాలు ఉన్నాయి. తాజా ఉదాహరణ గురించి మనం మాట్లాడుకుంటే, బెంగళూరు ఇంజనీర్ అతుల్ సుభాష్ ప్రస్తుతం దేశంలో చర్చనీయాంశంగా మారింది. మహిళలు కూడా ఆయన పట్ల తమ సంతాపాన్ని తెలియజేస్తున్నారు. భారత్‌లో ఆత్మహత్యల వార్తలు అసాధారణం కాకపోయినా, ఈ ఆత్మహత్య దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీసింది. సోషల్ మీడియా వేదికగా భారత్‌లో మగవారి హక్కులపై పెద్ద చర్చ జరుగుతోంది.ముఖ్యంగా భారతీయ సమాజంలో తరతరాలుగా మహిళపై ఉండే వేధింపులు, అణచివేత నుంచి రక్షణ కల్పించడం కోసం ఏర్పాటు చేసిన చట్టాలు, కాలక్రమంలో పురుషుల పాలిట శాపంలా మారాయని వాదించే వారి సంఖ్య పెరిగింది.ఈ చట్టాలపై పోరాడుతూ, వీటి బాధితులకు అండగా అనేక స్వచ్ఛంద సంస్థలు మగవారి కోసం పోరాడుతున్నాయి. అటువంటి సంస్థలన్నీ ఇప్పుడు ఈ అతుల్ ఆత్మహత్య కేసును దేశంలో మగవారికి వ్యతిరేకంగా చట్టాల దుర్వినియోగానికి ఒక పెద్ద ఉదాహరణగా చూపుతున్నాయి.చట్టాల దుర్వినియోగం అరికట్టి, మగ-ఆడ అంటూ లింగ వివక్ష లేని చట్టాలు రావాలని వారు డిమాండ్ చేస్తున్నారు.స్త్రీల వేధింపుల వల్ల మగ వారి మరణాలు గణనీయంగా ఉన్నాయని చెబుతోంది ఏకం న్యాయ ఫౌండేషన్. దీనిపై ఆ సంస్థ ఒక నివేదిక విడుదల చేసింది.ఆ నివేదిక ప్రకారం, 2023లో ఆ సంస్థ పరిశీలించిన కేసుల్లో భర్తను భార్య చంపిన సుమారు 306 కేసుల్లో 213 వివాహేతర సంబంధాల వల్ల, 55 కుటుంబ గొడవల వల్లా, మిగతావి ఇతర కారణాల వల్ల జరిగాయి.ఇక అదే ఏడాది వారు అధ్యయనం చేసిన 517 ఆత్మహత్య కేసుల్లో మగవారు మానసిక వేధింపుల వల్ల 235 మంది, కుటుంబ హింస వల్ల 22 మంది, వివాహేతర సంబంధాల వల్ల 47 మంది, తప్పుడు కేసుల వల్ల 45 మంది, ఇతర కారణాల వల్ల 168 మంది మరణించారు.ఈ మానసిక వేధింపులు అంటే భార్య లేదా ఆమె తరపు వారి నుంచి తప్పుడు కేసులు, ఆరోపణలు, జైలుకు పంపుతామనే బెదిరింపులు వంటివే ఎక్కువని చెబుతోంది ఆ నివేదిక.ఇక ఎన్సీఆర్బీ సమాచారం ప్రకారం 2022లో భారత్‌లో ఆత్మహత్య చేసుకున్న వారు 1,70,924 మంది. వారిలో ఆడ, మగ కలిపి కుటుంబ సమస్యల వల్ల 31.7 శాతం, వివాహ సంబంధిత సమస్యల వల్ల 4.8 శాతం, ప్రేమ వ్యవహారాల వల్ల 4.5 శాతం మరణించినట్టు తెలుస్తోంది.2021 కూడా దాదాపు ఇదే శాతంలో ఉన్నాయి. ఇలా చనిపోయిన వారిలో 2022లో మగవారు 71.8 శాతం కాగా, ఆడవారు 28.2, అలాగే 2021లో మగవారు 72.5 శాతం మంది చనిపోగా, ఆడవారు 27.4 శాతం మంది చనిపోయారు. అంటే ఆత్మహత్యల్లో ఆడవారి కంటే మగవారివి రెండింతలు ఎక్కువ ఉంటున్నాయి.అదే సందర్భంలో వివాహ సమస్యలు, అందులోనూ కట్నం వేధింపులు, పిల్లలు కలగకపోవడం అనే కారణాలతో చనిపోయే వారిలో మాత్రం మహిళల సంఖ్య ఎక్కువని ఎన్సీఆర్బీ డాటా చెబుతోంది.అయితే ఈ విషయం బాగా వివాదం కావడంతో పురుషుల పట్ల న్యాయ వ్యవస్థ, సామాజిక వ్యవస్థ అనుచిత వైఖరిని వెల్లడిస్తుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం.. భారతదేశంలో 52.4శాతం మంది పురుషులు తమ జీవితంలో ఏదో ఒక సమయంలో గృహ హింసకు గురవుతున్నారు. వీరిలో దాదాపు 49శాతం మంది పురుషులు మానసిక వేధింపులకు గురవుతున్నారు. 6శాతం మంది శారీరక హింసకు గురవుతున్నారు.బ్రిటన్ ఆఫీస్ ఫర్ నేషనల్ స్టాటిస్టిక్స్ నివేదిక ప్రకారం.. ఇంగ్లండ్‌లో గృహ హింసకు గురైన ప్రతి ముగ్గురిలో ఒకరు పురుషుడు. గృహ దుర్వినియోగం మొత్తం కేసులలో, 25శాతం పురుషులు బాధితులుగా గుర్తించారు. అంతే కాదు ప్రపంచంలోనే అగ్రరాజ్యం అమెరికాలోనూ ఈ సమస్య తక్కువేమీ కాదు. అమెరికాలో 44శాతం మంది పురుషులు తమ జీవితంలో ఏదో ఒక సమయంలో గృహ హింసకు గురవుతున్నారు. ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశంగా భావించే ఫిన్‌లాండ్‌లో కూడా పురుషులపై అఘాయిత్యాల ఉదంతాలు కనిపిస్తున్నాయి. ఫిన్‌లాండ్‌లో గృహ హింసకు సంబంధించిన మొత్తం కేసుల్లో 31శాతం పురుషులు బాధితులుగా గుర్తించారు. భూటాన్‌లో 2023లో 778 కేసులు నమోదయ్యాయి. అందులో 69 మంది మెయిల్ బాధితులు ఉన్నారు.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోలేదు.. వరదల వల్ల అమరావతిలో పెట్టుబడులు పెట్టటం లేదు

**కేటీఆర్ నిజాలు తెలుసుకోవాలి:**
అప్పులపై కేటీఆర్, %దీ=ా% నిజాలు తెలుసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు కార్పొరేషన్ లోన్స్ తో కలిపి మొత్తం లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ పేరుతో చేసే అప్పులు సైతం ప్రభుత్వ ఖాతాలోకి వస్తాయనేది కేటీఆర్ తెలుసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 7లక్షల 20వేల కోట్లు అప్పులు ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు.

కేసీఆర్ తో వ్యక్తిగతంగా మాట్లాడాలని ఉంది:
శాసన సభలో ఎవరి పాత్ర వారిదేనని, ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడం వాళ్ల హక్కు అని అన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా కొసరుతో కొట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయనతో వ్యక్తిగతంగా కూర్చొని మాట్లాడాలనే కోరిక ఉన్నట్లు తెలిపారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో ఆదాయం పెరుగుతుందని, అది తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై ఎలాంటి వ్యతిరేకత లేదని కేవలం ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా ఇలానే ప్రచారం జరిగిందని గుర్తు చేశారు. కానీ వైఎస్ పాలనలో రెండు మూడు ఏళ్లల్లో అన్ని సర్దుకున్నాయని, వర్షాలు బాగా పడి వ్యవసాయంతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి పథంలో నడిచాయని తెలిపారు. ఇక అదాని విషయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ పాలసీనే రాష్ట్రంలో అమలు జరుగుతుందని అన్నారు.

# లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ ఆందోళన.. అసెంబ్లీ వాయిదా

- మొదటి పేజీ తరువాయి
సభ్యులు లగచర్ల ఘనటపై చర్చకు పట్టుబట్టడంతో సభ రేపటికి వాయిదా పడింది.అంతకు ముందు బీఏసీ సమావేశం వాడివేడిగా సాగింది. సభ ఎన్ని రోజులు నడుపాతారో చెప్పాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. బీఏసీ మీటింగ్ అంటే చాయ్, బిస్కెట్ మీటింగ్ లా మార్చారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. సభ పనిదినాలపై స్పష్టత ఇవ్వడం లేదని బీఆర్ఎస్, ఎంఐఎం వాకౌట్ చేశాయి. హరీష్ రావు వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా స్పందించారు. సభ ఎన్నిరోజులు
నిర్వహించాలనేది స్పీకర్ నిర్ణయమని అన్నారు. గత పదేళ్లుగా బీఏసీ సమావేశాన్ని చాయ్ బిస్కెట్ మీటింగ్ లాగానే నడిపారా అని ప్రశ్నించారు. సభ ఈ శుక్రవారం వరకు నిర్వహించనున్నట్లు స్పష్టత ఇచ్చారు.

# పోక్సో కేసులో వైసీపీ నేత చెవిరెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

**పెన్ పవర్ డెస్క్:** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు అయింది. తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలానికి చెందిన 14 ఏళ్ల బాలికపై అత్యాచారం వార్తలను సోషల్ మీడియాలో ప్రసారం చేశారన్న ఆరోపణలతో ఆయనపై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. ఈ కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై నేడు విచారణ జరిగింది. చెవిరెడ్డి పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించిన కోర్టు తదుపరి విచాణను ఈ నెల 24కు వాయిదా వేసింది. మరోవైపు, అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది.

# 103 ఎకరాల్లో ఏపీ అసెంబ్లీ నిర్మాణం

- మొదటి పేజీ తరువాయి
ట్రంక్ రోడ్లు, లే అవుట్లు, ఐకానిక్ బిల్డింగ్ లు నిర్మించనున్నామని వివరించారు. 151 కిలోమీటర్ల మేర ట్రంక్ రోడ్ల నిర్మాణానికి అథారిటీ నుంచి అనుమతి లభించిందని వెల్లడించారు. 42.3 ఎకరాల్లో హైకోర్టు నిర్మిస్తున్నామని, 55 మీటర్ల ఎత్తుతో హైకోర్టు నిర్మాణం ఉంటుందని, హైకోర్టు నిర్మాణం కోసం రూ.1,048 కోట్లు కేటాయిస్తున్నట్టు మంత్రి నారాయణ వెల్లడించారు. 17,03,433 చదరపు అడుగుల్లో బేస్ మెంట్, టెర్రస్ లతో కూడిన 47 టవర్ బిల్డింగ్ లు నిర్మిస్తున్నామని... ఈ టవర్లకు అయ్యే ఖర్చు 4,608 కోట్లు అని వివరించారు. ఈ నెలాఖరుకు దాదాపుగా అన్ని టెండర్లు ఖరారవుతాయని, జనవరి నుంచి రాజధాని నిర్మాణాలు పూర్తి స్థాయిలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ చెప్పారు.
మొత్తం రాజధాని
నిర్మాణానికి రూ.62 వేల కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. వైసీపీకి బురద చల్లడం తప్ప ఇంకేమీ చేతకాదని, ఈ ధరలు ఖరారు చేసింది సీఆర్డీఏ కాదని, గ్రూప్ ఆఫ్ సీఈలు కూర్చుని రేట్లు ఫైనలైజ్ చేస్తారని నారాయణ స్పష్టం చేశారు.

# అమిత్ షాకు చేతకాకుంటే 1.25 కోట్ల సోదరీమణులకు అప్పగించాలి

- మొదటి పేజీ తరువాయి
ఆద్మీ పార్టీ అధినేత, మాజీ సీఎం కేజ్రీవాల్ సూచిం చారు. నగరంలోని 1.25 కోట్ల మంది సోదరీమణులకు అప్పగిస్తే వారు ఢిల్లీ సమస్యలన్నింటినీ సరిచేస్తారన్నారు. ప్రస్తుతం అమిత్ షా చేతిలో పవర్ ఉంటే... మహిళలు బాధితులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఢిల్లీలో రెండు ప్రభుత్వాలు ఉన్నాయని, ఒకటి కేజ్రీవాల్‌ది అయితే రెండోది కేంద్ర ప్రభుత్వమన్నారు. పాలు, కూరగాయలు, పప్పులు, బియ్యం ధరలను కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచిందని ఆరోపించారు. వారు ద్రవ్యోల్బణం పెంచుకుంటూ పోతుంటే తమ ఢిల్లీ ప్రభుత్వం మాత్రం ప్రజలకు అన్నీ ఉచితంగా వచ్చేలా చేస్తోందన్నారు.ఎన్నికల
తర్వాత మహిళల ఖాతాల్లో తాము వేయబోయే రూ.2,100ను కూడా కేంద్రం తప్పుబడుతోందని ఆరోపించారు. డబ్బు వృథా చేస్తున్నారంటోందని, మహిళలు బాగుపడటం బీజేపీకి ఏమాత్రం ఇష్టం లేదని విమర్శించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ వద్ద ఎలాంటి అజెండా లేదని ఎద్దేవా చేశారు.

# రాజ్యసభలో ముగ్గురు ఏపీ సభ్యుల ప్రమాణం... విజయసాయి కీలక వ్యాఖ్యలు

### టీడీపీ రాజ్యసభ సభ్యులుగా బీద మస్తాన్ రావు, సానా సతీశ్ ప్రమాణం
### బీజేపీ రాజ్యసభ సభ్యుడిగా ఆర్.కృష్ణయ్య ప్రమాణం
### తమ నేతలను టీడీపీ లాక్కుందన్న విజయసాయిరెడ్డి

ఇటీవల ఏపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురు సభ్యులు ఈరోజు ప్రమాణస్వీకారం చేశారు. టీడీపీ నుంచి బీద మస్తాన్ రావు, సానా సతీశ్, బీజేపీ నుంచి ఆర్.కృష్ణయ్యలు రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. వీరిచేత రాజ్యసభ ఛైర్మన్ జగ్దీప్ ధన్కర్ ప్రమాణం చేయించారు. ఈ నేపథ్యంలో వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నేతలను కుట్రపూరితంగా ప్రలోభాలకు గురి చేసి లాక్కున్నారని టీడీపీపై విమర్శలు గుప్పించారు. టీడీపీ బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ క్రమంలో కల్పించుకున్న రాజ్యసభ ఛైర్మన్... విజయసాయి వ్యాఖ్యలు రికార్డుల్లోకి వెళ్లవని స్పష్టం చేశారు.



# సజ్జల భార్గవరెడ్డికి హైకోర్టులో స్వల్ప ఊరట

- మొదటి పేజీ తరువాయి
పోలీసులకు స్పష్టం చేసింది. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్, టీడీపీ, జనసేన నేతలపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన వ్యవహారంలో ఆయనపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ ఏపీ హైకోర్టును భార్గవ్ రెడ్డి ఆశ్రయించారు. ఈ పిటిషన్ ను హైకోర్టు ఈరోజు విచారించింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. రెండు వారాల పాటు భార్గవరెడ్డిని అరెస్ట్ చేయవద్దంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# ఏపీలో నేడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన

- మొదటి పేజీ తరువాయి
(ఎయిమ్స్) తొలి స్నాతకోత్సవంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా హాజరుకానున్నారు.కాగా, ఈ స్నాతకోత్సవంలో ముర్ము 49 మంది వైద్య విద్యార్థులకు పట్టాలు, నలుగురు విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ముర్ము సాయంత్రం 4.15 గంటలకు గన్నవరం నుంచి హైదరాబాద్ వెళతారు.

# సచివాలయంలో ముగిసిన చంద్రబాబు, పవన్ భేటీ

- మొదటి పేజీ తరువాయి
సమాచారం. అంతేకాకుండా, కూటమి పార్టీల మధ్య కిందిస్థాయి నేతల వరకు సమన్వయం కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.
తాజా రాజకీయ పరిణామాలు, మిగిలిన నామినేటెడ్ పదవులకు తుది జాబితా రూపకల్పన, ఇతర అంశాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. అంతేకాదు, సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘనవిజయం అంశం కూడా చంద్రబాబు, పవన్ మధ్య చర్చకు వచ్చింది. రాబోయే సహకార సంఘాల ఎన్నికల్లో కూడా ఇదే విధంగా సమన్వయంతో ముందుకెళ్లాలని తీర్మానించారు.

# ఖర్చు తగ్గించే 'నేకెడ్ ఫ్లయింగ్'.. విమాన ప్రయాణాల్లో కొత్త ట్రెండ్!



దూర ప్రాంతాలకు కూడా అత్యంత వేగంగా, సుఖవంతమైన ప్రయాణంతో వెళ్లగలగడం విమానాలతోనే సాధ్యం. కానీ విమాన ప్రయాణం అంటేనే ఎక్కువ ఖర్చుతో కూడుకున్నది. వెంట ఏమాత్రం ఎక్కువ లగేజీ తీసుకెళ్లినా అడ్డగోలుగా చార్జీలు కట్టాల్సి వస్తుంది. ఈ క్రమంలోనే 'నేకెడ్ ఫ్లయింగ్' అనే విధానం ట్రెండింగ్ గా మారింది.

**ఏమిటీ 'నేకెడ్ ఫ్లయింగ్?'**

నేకెడ్ ఫ్లయింగ్ అంటే... మరీ బట్టలు లేకుండానో, చిట్టి పొట్టి వస్త్రాలతోనో వెళ్లడం కాదు. మన చేతిలో పట్టుకునే వస్తువులేవీ... అంటే బ్యాగులు, ల్యాప్ టాప్ లు వంటివేవీ లేకుండా విమాన ప్రయాణం చేయడమే 'నేకెడ్ ఫ్లయింగ్'. మనం వెంట తీసుకెళ్లేది ఏదైనా సరే మన చొక్కా, ప్యాంట్ కు ఉండే పాకెట్లలోనే ఇమిడిపోవాలన్న మాట. ఇది టిక్ టాక్ లో ఓ చాలెంజ్ గా మొదలైంది. తర్వాత సోషల్ మీడియా అంతటా ట్రెండింగ్ గా మారింది.

**దీనితో ఏమిటి ప్రయోజనం?**

'నేకెడ్ ఫ్లయింగ్ తో చాలా రకాల ప్రయోజనాలు ఉన్నాయనే వాదన జరుగుతోంది.
వీలైనంత తక్కువ లగేజీతో ప్రయాణం ఎప్పుడూ కూడా మంచిదని, విమానాల్లో లగేజీ చార్జీలు చెల్లించాల్సి రావడం, విమానాశ్రయాల నుంచి రాకపోకలకు అయ్యే ఖర్చులు బాగా తగ్గిపోతాయని చెబుతున్నారు.
ఇక విమానాలు నడిచేందుకు చాలా ఎక్కువ ఇంధనం అవసరం. బరువు పెరిగిన కొద్దీ విమానంలో ఎక్కువ ఇంధనం ఖర్చవుతూ ఉంటుంది. వీలైనంత తక్కువ లగేజీతో వెళితే... బరువు తక్కువగా ఉండి, విమాన ఇంధనం ఖర్చు తగ్గుతుందని, ఇది పర్యావరణానికి ఎంతో మంచిదనే వాదనలు ఉన్నాయి.
భవిష్యత్తులో విమానయాన సంస్థలన్నీ కూడా లగేజీ చార్జీలు పెంచేందుకు సిద్ధమవుతున్నాయి. ఇలాంటి సమయంలో అసలు లగేజీ లేకుండా ప్రయాణిస్తే... ఖర్చు తగ్గినట్టే.
అయితే లగేజీ లేకుంటే ఎలాగన్న ఆందోళన కూడా ఉంటుంది. ప్రయాణించే చోట వీలైనంత మేరకు సౌకర్యాలను చూసుకుని... తప్పదనుకుంటే లగేజీతో ప్రయాణించాలని నిపుణులు చెబుతున్నారు.

# సాగునీటి సంఘాల విజేతలకు ఎమ్మెల్యే అభినందన



**భీమిలి ,పెన్ పవర్,డిసెంబర్ 16 :** నియోజకవర్గంలో సాగు నీటి సంఘాల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కమిటీ ప్రతినిధులను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివా సరావు సోమవారం అభినందించి సన్మానిం చారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో మొత్తం 16 సంఘాలకు శనివారం ఎన్నికలు జరిగిన విషయం విదితమే. చెరువుల అభివృద్ధికి ఆయా నీటి సంఘాల కమిటీలు కృషి చేయాలని గంటా సూచించారు. భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కూటమి నాయ కులు కోరాడ రమణ, కె.దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, సత్యన్నారాయణ, డి.ఎ.ఎన్. రాజు, బి.ఆర్.బి.నాయుడు, తాత్రాజు అప్పా రావు, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# ప్రజా సంతృప్తే కొలమానంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి

## స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ ప్లాన్ ప్రాతిపదికగా కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాలి

## కలెక్టర్ల కాన్ఫరెన్స్ అంశాలను అధికారులకు వివరించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,విశాఖపట్టణం డిసెం బర్ 16 :** ప్రజల సంతృప్తే కొలమానంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ ప్లాన్ ప్రాతిపదికగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. విశాఖపట్టం రూపురేఖలు మార్చేలా ప్రతి ఒక్కరూ ప్రణాళికాబద్ధంగా పని చేయాలని, అంకిత భావం ప్రదర్శించాలని సూచించారు. విశాఖ వేదికగా జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, సమావేశాలు జరుగుతాయని కావున ఈ మహానగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేపట్టాలని, ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసేలా కృషి చేయాలని హితవు పలికారు. డిసెంబర్ 11, 12వ తేదీల్లో విజయవాడలో జరిగిన రెండో విడత కలెక్టర్ల కాన్ఫరెన్స్ విశేషాలను, వివిధ అంశాలను జిల్లా అధికారులకు సోమవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమావేశంలో వివ రించారు. రంగాల వారీగా వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ పర్యాటక రంగ అభివృ ద్ధికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని, ఆ దిశగా కొత్త ప్రాజెక్టులు చేపట్టాలని, కొత్త హెూట ళ్లు, రిసార్టులు ఏర్పాటు చేసేందుకు సహకారం అందించాలని సంబంధిత అధికారులను ఆదే శించారు. వీఎంఆర్డీఏ, జీవీఎంసీ పరిధిలో చేపట్టే ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, అనుమ తుల జారీ విషయంలో పారదర్శకత పాటించా లని, వేగం పెంచాలని సూచించారు. 15 శాతం వృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని నిర్దేశించారు. ప్రతి నెలా ఒకటో తారీఖున ఠంచనుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఫింఛన్లు అందజేయాలన్నారు. రేషన్ సరకులను కూడా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి ఇవ్వాలన్నారు. ఉచిత ఇసుక విధానం పారదర్శకంగా అమలు కావాలని,మద్యం పా లసీకి అనుగుణంగా జిల్లాలో చర్యలు చేప ట్టాలని, అవకవతకలు జరగకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. విద్యా, వైద్య రంగంలో ప్రమాణాలు మరింత మెరుగపడాలని, ప్రయివే టుకు ధీటుగా సేవలను విస్తృతం చేయాలని సూచించారు. గుంతలు లేకుండా రోడ్లకు మర మ్మతులు చేపట్టాలని, పరిశుద్ధమైన తాగునీ టిని సరఫర చేయాలని, నాణ్యమైన విద్యుత్ సరఫరా ఉండాలని పేర్కొన్నారు. దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో నూతన విధానాలను అవలంభిస్తూ ప్రజలకు చేదోడుగా నిలవాలన్నారు. శాంతిభ ద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, నగరంలో ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్లో పేర్కొన్న అంశా లకు అనుగుణంగా అన్ని విభాగాల అధికారులు బాధ్యతగా పని చేయాలని, ఉత్తమ ఫలితా లను రాబట్టాలని పేర్కొన్నారు.వివిధ వేదికల ద్వారా ప్రజల నుంచి వచ్చే వినతులకు నాణ్య మైన పరిష్కారం చూపాలని, ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రణాళికాయుత చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచిం చారు. ప్రతి మూడో శనివారం ఆయా కార్యాల యాల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని, పచ్చ దనం పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఆదే శించారు. ఎం.ఎస్ ఎం.ఈ సర్వే పూర్తి స్థాయిలో చేయాలని, గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.విశాఖ నగరాన్ని, ఇక్కడ ఉన్న గ్రామాలను మోడల్ గా తీర్చిదిద్దా లని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జీ.వీ.ఎం.సీ కమిషనర్ పి. సంపత్ కుమార్, సీ.పీ.వో శ్రీనివాసరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో దివ్యాంగులకు ఉపకరణాల గుర్తింపు శిబిరాలు

- డిసెంబర్ 19, 20, 21 తేదీలలో శిబిరాలు ఏర్పాటు
- దివ్యాంగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి.
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,విశాఖపట్నం,డిసెం బర్ 16 :** దివ్యాంగులు, వయోవృద్ధుల సహాయ ఉపకర ణాల గుర్తింపు శిబిరాలను డిసెంబర్ 19 నుండి 21వ తేదీ వరకు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఒక ప్రకట నలో తెలిపారు. జిల్లాలో ఉన్న దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు అందించేందుకు మూ డు అసెంబ్లీ నియోజవర్గాల పరిధిలో గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొ న్నారు. ఈ శిబిరాల్లో గుర్తించిన వారికి అవస రమైన పరికరాలను భారత ప్రభుత్వం గుర్తిం చిన హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం ఆలిమ్%-%కో ద్వారా సరఫరా జరుతుందన్నారు. ఈనెల తేది 19 న భీమిలి నియోజకవర్గంలో రెడ్డిపల్లి జెడ్పీ హై స్కూల్ ఆవరణలో , 20 న విశాఖ సౌత్ నియో జకవర్గం పరిధిలో నీలమ్మ వేపచెట్టు వద్ద ఉన్న ఎం.జి.ఎం హై స్కూల్ లో, 21 న విశాఖ వెస్ట్ పరిధిలో పాత పోస్ట్ ఆఫీస్, క్వీన్ మేరీ హై స్కూల్ వద్ద ఈ శిబిరాలు నిర్వహించబడునని పేర్కొన్నారు. వీల్ చైర్, చంక కర్రలు, కాలిపర్స్, స్మార్ట్ కేన్/చేతి కర్ర, బ్రెయిలీ కిట్, స్మార్ట్ ఫోన్స్, శ్రవణ యంత్రాలు తదితర పరికరాలు అంద జేస్తామన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే శిబిరాలకు సదరం ధ్రువీకరణపత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫో టోలు, యూడీఐడీ కార్డు జిరాక్సను తీసుకుని రావాలన్నారు. జిల్లాలో గల దివ్యాంగులు అం దరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు.

# జిల్లాలో పర్యటించిన పి సి సి ఎఫ్





**కురుపాం / జియ్యమ్మ వలస , పెన్ పవర్, ( డిసెంబర్ 16 ):** ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (పీసీసీఎఫ్) మరియు ఫారెస్ట్ ఫోర్స్ హెడ్ చిరంజీవి చౌదరి సోమవారం పార్వతీపురం మన్యం జిల్లాలో అటవీ సంరక్షణాధికారి మహ్మద్ దివాన్ మైదీన్‌తో కలిసి పర్యటించారు. జియ్యమ్మవలస మండలం పెదకుదుమలో ఏనుగుల పరిస్థితిని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్‌ప్రసాద్‌తో కలిసి చిరంజీవి చౌదరి పరిశీలించారు. సమస్యను త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పీసీసీఎఫ్ తెలిపారు. జిల్లాలో ఏనుగుల పరిస్థితిని జిల్లా కలెక్టర్ వివరించారు. సీతానగరం మండలం గుచ్చిమి గ్రామ వద్ద నాటిన మొక్కలు పరిస్థితి గమనించారు. ఏనుగులను ఆ ప్రాంతంలో పెట్టుటకు గల అవకాశాలను పరిశీలించారు. పెదకుదుమ ప్రాంతంలో ఎంత భూభాగంలో ఏనుగుల సంచారం ఉన్నది గమనించారు. తద్వారా తీసుకోవలసిన చర్యలను గురించి పరిశీలించారు.

ఏనుగుల వల్ల ఎదురవుతున్న సమస్యలను రైతులు తెలియజేశారు. పంటలకు భారీ నష్టం వాటిల్లుతుందని, నష్టపరిహారం సకాలంలో అందడం లేదని పేర్కొన్నారు.

సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి జిఎపి ప్రసూన, అటవీ శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యువత నైపుణ్యాలను మరింత పెంపొందించు కోవాలి



జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**కురుపాం / గుమ్మలక్ష్మీపురం, పెన్ పవర్, ( డిసెంబర్ 16) :**

విద్యార్థులకు విద్యతో పాటు, పరిశ్రమ లకు తగిన నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని సృష్టించడం కోసమే స్కిల్ హబ్ ఏర్పాటైనట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం గుమ్మలక్ష్మీపురంలోని స్కిల్ హబ్ సెంటర్, గర్భిణీ స్త్రీల వసతి గృహంతో పాటు అదే మండలంలోని రాస్తాకుంటుభాయిలోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ముందుగా స్కిల్ హబ్ సెంటర్ ను సందర్శించి, అక్కడ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. యువత మరింత సృజనాత్మకంగా ఆలోచనలు చేయాలని, ఇందుకు నైపుణ్యాలను మరింత పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. తద్వారా ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని, ఇటువంటి నైపుణ్య శిక్షణ కార్యక్రమాల ద్వారా యువతలో నైపుణ్యం , పరిజ్ఞానం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. మరింత సృజనాత్మకంగా ఆలోచన చేసేలా యువతను తీర్చిదిద్దాలని శిక్షకులను కలెక్టర్ ఆదేశించారు. శిక్షణకు అవసరమైన అన్ని మౌలికవసతులు ఉండాలని, అవసరమైతే మరిన్ని గదుల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తదుపరి గుమ్మలక్ష్మీపురం వైటిసీలో గల గర్భిణీ స్త్రీల వసతి గృహాన్ని సందర్శించి, పరిసరాలను స్థితిగతులను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలు, సదుపాయాలపై అక్కడ గర్భిణీ స్త్రీలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సకాలంలో మందులు, వేక్సిన్లు అందిస్తున్న తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. తమకు ఎటువంటి సమస్యలు లేవని,సమయానుకూలంగా అన్ని సదుపాయాలు అందుతున్నట్లు గర్భిణీలు కలెక్టర్ కు తెలిపారు. వసతి గృహంలో ఎటువంటి సమస్యలు తలెత్తరాదని, ముందుగానే మందులు, వేక్షిన్లు సిద్ధం చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సకాలంలో వైద్యులు పరీక్షలు జరిపి, సుఖ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం అదే మండలంలోని రాస్తాకుంటుభాయి గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని ( కేవీకె ) కలెక్టర్ సందర్శించారు. అక్కడ జీడిపప్పు, ఇతర ప్రాసెసింగ్, నాటు కోళ్ల పెంపకం తదితర యూనిట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ యూనిట్ల ద్వారా మహిళలకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనల్లో పాలకొండ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి,వైద్య ఆరోగ్య శాఖ నోడల్ అధికారి డా. ఎం. వినోద్ కుమార్, వసతి గృహ మెడికల్ ఆఫీసర్లు, వైద్యులు, కేవీకె శాస్త్రవేత్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సొంత సమస్యగా భావించి పరిష్కారం చేయండి





● జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక

**కురుప్ /పార్వతీపురం, పెన్ పవర్, (డిసెంబర్ 16) :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ఆర్జీలు తమ సొంత సమస్యగా భావించి నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, 48 గం.ల్లోగా ప్రతి సమస్య పరిష్కారం కావాలని హితవు పలికారు. ఇందులో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని, బాధ్యులపై చర్యలు తప్పవని పేర్కొన్నారు.

సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజీఆర్ఎస్ ) కార్యక్రమం జేసీ అధ్యక్షతన జరిగింది. ఇందులో వివిధ ప్రాంతాలకు చెందిన 133 మంది అర్జీదారులు తమ వినతు లను జేసీకి అందించగా, డీఆర్ఓ కె.హేమలత భాగస్వామ్యం అయ్యారు.

ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి జేసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో దీన్ని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించడం జరుగు తుందని, కావున అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతీ సమస్యను తమ సొంత సమస్యగా భావించినపుడే, శాశ్వత పరిష్కారం చూపగలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్జీల పరిష్కారం వేగవంతం చేసే ప్రక్రియలో ఎటువంటి తప్పిదాలకు తావివ్వరాదని జేసీ ఉద్బోదించారు. పరిష్కారం అయిన సమస్యలతో అర్జీదారులు సంతృప్తి చెందాలని, ఎట్టి పరిస్థితిల్లో అర్జీలు పునఃప్రారంభం కారాదని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కాగా వచ్చిన కొన్ని అర్జీలలో వివరాలు ఇలా ఉన్నాయి.

జియ్యమ్మవలస మండలం అప్పన్న దొరవలస గ్రామంలోని మంగళబంద చెరువులో చెడు వ్యర్థాలు వేస్తున్నారని, గ్రామంలోని మెయిన్ రోడ్డుపై పశువు లను కట్టి ప్రజల రాకపోకులకు ఇబ్బంది కల్పించడం, వీధి కాలువలు, డ్రైనేజ్ ఏర్పాటుకు వీలు లేకుండా స్థలాలను ఆక్రమించారని, కావున బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ వి.మన్మథ, గ్రామస్తులు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు.

పార్వతీపురం, కురుపాం, పాలకొండ నియోజక వర్గాలలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కొమరాడకు చెందిన కె.సాంబమూర్తి కోరారు.

పార్వతీపురం మండలం చిన్న బొండపల్లిలో చెరువు అక్రమణ, గట్టుపై ఉన్న ఆక్రమ కట్టడాలను, నీరు వచ్చే గెడ్డను ఆక్రమించారని, కావున సర్వే జరిపించి ఆక్రమణలను తొలగించాలని బి.పోలినాయుడు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు.

సర్దార్ గౌతులచ్చన్న తోటపల్లి ప్రాజెక్టులో 2015 నుంచి వార్షిక నిర్వహణ సిబ్బంది గా పనిచేస్తున్న తమకు జీతాలు సక్రమంగా అందడం లేదని, కావున ఆప్కాస్ లో తమను విలీనం చేసి,ప్రతి నెలా జీతాలు అందేలా చూడాలని ఎం.జగన్ మోహన్ రావు,ఇతరులు సిబ్బంది అర్జీని అందజేశారు.

పాలకొండ మండలం తుమరాడ జగనన్న కాలనీలో పైనుంచి 11 కెవి విద్యుత్ లైన్లు వెళ్లిన కారణంగా ఇళ్ల నిర్మాణాలు ఆగిపోయాయని, వాటిని తొలగిస్తే ఇల్లు కట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేస్తూ దూబ లక్ష్మి, ఇతరులు వినతి పత్రాన్ని కలెక్టరుకు అందించారు.

గుమ్మలక్ష్మీపురం మండలం లాడ గ్రామానికి చెందిన కె.జలుదు వ్యవసాయం సాగు నిమిత్తం సోలార్ బోరును మంజూరు చేయాలని కోరారు.

పార్వతీపురం పట్టణంలోని కె.మోహన్ కుమార్, తాను కులాంతర వివాహం చేసుకున్నానని, ప్రభుత్వం ద్వారా రావలసిన బి.ఆర్.అంబేద్కర్ ఎస్.సి,ఎస్.టి ఫండ్ జారీ చేయాలని కోరుతూ ఆర్జీని అందజేశారు.

సీతానగరం మండలం సూరంపేటకు చెందిన బురాడ గౌరునాయుడు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని అర్జీని కలెక్టరుకు అందజేశారు.

పార్వతీపురం మండలం జగన్నాథ పురంకు చెందిన ఎం.పార్వతి చెవిటి సమస్యతో ఇబ్బంది పడుతున్నానని, కావున చెవిటి మిషన్ మంజూరు చేయాలని వినతి పత్రం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎస్.మన్మథ రావు, ఎల్.డీ.ఎం జె.ఎల్.ఎన్.మూర్తి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎస్.కృష్ణ, జిల్లా మత్స్య శాఖాధికారి వి. తిరుపతయ్య, జిల్లా ఉద్యానవన శాఖాధికారి కె.ఎస్.వర ప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి టి.జగన్మోహనరావు, డీఐపీఆర్ఓ ఎల్.రమేష్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎం.ఎన్.రాణి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత నగరంగా

● విశాఖను తీర్చిదిద్దుదాం.

● నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, డిసెంబర్ 16 :** కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దు టకు ప్రజలందరూ సహకరించాలని, విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణకు సహకరిస్తూ ప్రతి ఒక్కరు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహ నాలను విడనాడి ప్రజా రవాణాను వినియోగిం చాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకు మారి విశాఖ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీ.ఎస్. ఆర్టీ.సీ బస్సులో జి.వి.ఎం.సి ప్రధాన కార్యాల యానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చా రు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడు తూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగు తున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు ప్రజలు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడ నాడి ప్రజా రవాణాలను ఉపయోగించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరంలో కాలు ష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా జీ.వీ ఎంసీ ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించా లనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తు న్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరు గుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణ కు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్ర మల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయో గించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అంద రూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

## హలో ఆదివాసీ చలో అడాకుల:ఆదివాసీ జెఏసి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్16:**డిసెంబర్ 19న కొయ్యూరు మండలం ఆడాకులలో జరిగే గ్రామసభకు ప్రతి ఆదివాసీ హాజరు కావాలని హలో ఆదివాసీ చలో అడాకుల అని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి పిలుపునిచ్చింది.కొయ్యూరు మండలం ఆడాకుల గ్రామంలో పీసా చట్టం ప్రకారం గ్రామసభ గిరిజనులతో జరాపాల్సి ఉండగా దురదృష్టవశాత్తు అధికారులు గిరిజనేతరులతో జరుపుతున్నారని, ఇది ముమ్మాటికి చట్టరీత్యా నేరమని,పీసా చట్టం ద్వారా భూబదాలయింపు నిషేధ చట్టాన్ని ఉల్లంఘన చేస్తున్న అధికారుల మీద చట్ట పరమైన చర్యలకు వెనకాడమని, అయితే అక్కడ గ్రామసభ జరిపే విధానాన్ని బట్టి ఆదివాసీ జెఏసి ఏమి చేయాలో చర్చించుకొని తదుపరి కార్యాచరణ ఉంటుందని,ముందుగా ఆడాకులలో గ్రామసభకు పెద్ద ఎత్తున ఆదివాసీలు తరలి రావాలని,మేధావులు,విద్యావంతులు ఆలోచించాలని,ఐదవ షెడ్యూల్డ్ స్వరూపం మారితే ఆదివాసీల రూపం మారిపోతుందని,బ్రతుకుండే శవాలుగా తయారయ్యే పరిస్థితి విషమించకముందే మేలుకోవాల్సిన అవసరం ఉందని,ఈ నెల 19 వ తారీఖునా హలో ఆదివాసీ చలో ఆడాకులని మరోమారు పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు,రాష్ట్ర సోషల్ మీడియా సభ్యుడు రీమెల పాలు,ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి జికెవీధి మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు లకే రామచంద్రుడు,మండల కార్యదర్శి మత్స్యరాస రామ్ కిరణ్,ప్రచార కార్యదర్శి బౌడు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన సర్పంచ్ కుమారి పూర్ణిమ



**హుకుంపేట,పెన్ పవర్, డిసెంబర్ 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం హుకుంపేట పంచాయతీలో శ్రీ శ్రీ తుమరమ్మ జాతర మహోత్సవం సందర్భంగా నిర్వహించే మెగా క్రికెట్ టోర్నమెంటును స్థానిక పంచాయతీ సర్పంచ్ సమీడా వెంకట పూర్ణిమ ప్రారంభించారు. హుకుంపేట పంచాయతీలో గల డి.చింతల వీధి,దాలిగుమ్మడి మరియు దిగుడు పుట్టు గ్రామాలలో వెలసి ఉన్న శ్రీ శ్రీ తుమరమ్మ జాతర మహోత్సవాలను జనవరి నెలలో గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తారు.ఈ సందర్భంగా డి.చింతలవీధి యూత్ యువత, మరియు స్పోర్ట్స్ ఆర్గనైజర్స్ వంతల అజయ్,గుల్లెలి విగ్నేష్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. ఈ క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించడానికి స్థానిక సర్పంచ్ సమిడా వెంకట పూర్ణిమ ముఖ్యఅతిథిగా పాల్గొని టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులందరికి సర్పంచ్ అభినందనలు తెలియజేశారు.క్రికెట్ టోర్నమెంట్ కు సంబంధించి మొదటి,రెండవ బహుమతులకు ఆర్థిక సహాయం చేసిన మరియు షీల్డ్ లను స్పాన్సర్ చేసిన ప్రతి ఒక్కరికి డి.చింతల వీధి యువత కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూర్ణిమాతో పాటు నాయకులు సూరిబాబు, వెంకట్,ఉత్సవ కమిటీ యువత సాయి,చిట్టిబాబు, గౌతమ్,విశ్వనాథ్, రామయ్య వీర్రాజు,నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాకలో కలాసీల ఆత్మీయ సమావేశం





● హాజరైన తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

● ఏకతాటిపైకి 18 కలాసీ సంఘాలు



**గాజువాక: పెన్ పవర్, డిసెంబర్ 16:**కలాసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.అసంఘటిత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 18 కలాసీ సంఘాలు ఏకతాటిపైకి వచ్చి శ్రీ సూర్య దుర్గ కలాసీ సంక్షేమ సంఘంగా ఏర్పడింది.సంఘం ఆధ్వర్యంలో కలాసీల ఆత్మీయ సమావేశాన్ని టీడీపీ కార్యాలయ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను ఎన్నికల సమయంలో కలాసీలకు ఏమైతే హామీ ఇచ్చానో వాటికి కట్టుబడి ఉన్నానని తెలిపారు.కలాసీ భవనం ఏర్పాటుకు కావాల్సిన స్థలం కేటాయింపు,ఇతర సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.తెదేపా సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాన్ని ఈ సందర్భంగా వారికి తెలియజేసారు.ఎవరిపైనా ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడే వారే కళాసీలని అన్నారు.అటువంటి వారికి ప్రభుత్వ పరంగా కావాల్సిన ప్రోత్సాహాన్ని అందిస్తామని చెప్పారు.సభ్యత్వం తీసుకోవడం ద్వారా ఇన్సూరెన్స్ పొందవచ్చని తెలిపారు.నిజమైన కష్ట జీవులుగా పిలవబడే కలాసీలు ఆర్థికంగా బలపడే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం సంఘం తరపున పల్లాను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి,కార్పొరేటర్ బొండా జగన్,70 వ వార్డు అధ్యక్షుడు చట్టి గోపి,సంఘం అధ్యక్షుడు పైల దేముడు,ఉపాధ్యక్షుడు గోపిశెట్టి ఆనంద్,కార్యదర్శి గొలగాని శ్రీనివాస్,సహాయ కార్యదర్శి నందిపల్లి దేముడు,కోశాధికారి ఈగల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## అడవిపందుల లక్ష్యంగా అక్రమ విద్యుత్ కనెక్షన్స్..!

● భయం గుప్పెట్లో 15 గ్రామాల గిరిజనులు



**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 16:** మండలంలోని యు.చీడిపాలెం పంచాయితీ, పలకజీడి పరిసర అటవి ప్రాంతంలో అడవి పందులే లక్ష్యంగా కొంతమంది అక్రమవిద్యుత్ కలెక్షన్లు ఏర్పాటు చేస్తుండడంతో, ఎప్పుడు ఏం అపాయం ముంచుకొస్తుందోనని చుట్టుపక్కల 15గ్రామాలలోని గిరిజనులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా పలకజీడి పరిసరాల్లో వ్యవసాయాలను అడవి పందులు పాడు చేస్తున్నాయన్న కారణంతోను, మరి కొంతమంది అడవి జంతువులే లక్ష్యంగానూ అక్రమ విద్యుత్తు కనెక్షన్లు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. అయితే ఈ విద్యుత్ వైర్లు తగిలి మనుషులకు ప్రాణముప్పు కలుగుతుందేమోనని చుట్టుపక్కల గ్రామాలైన సంగంవలస, నీలవరం, బంగారుబంద, నక్కలమెట్ట, బిళ్ళపాలెం, గంగవరం, ఈదులబంద, గొందికోట తదితర 15 గ్రామాల గిరిజనులు ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. అయినప్పటికీ తగు చర్యలు లేకపోవడంతో, అక్రమ విద్యుత్ కనెక్షన్లు పరంపర కొనసాగుతూనే ఉండడంతో ఈ గ్రామాల గిరిజనులు భయం గుప్పెట్లో గడుపుతున్నారు.

## బదిలీల బాగోతంపై దర్యాప్తు జరపాలి

● ప్రభుత్వ గైడ్ లైన్స్ కు విరుద్ధంగా పంచాయతీ కార్యదర్శుల బదిలీలు

● అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

● పార్వతీపురం మన్యం జిల్లాలో బదిలీలపై పలు అవకతవకలు

● పంచాయతీరాజ్ శాఖలో కానరాని పారదర్శకత

● సతమతమవుతున్న పలువురు కార్యదర్శులు

● ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించాలి..

● ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాతీయ మానవ హక్కుల కమిటీ ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు



**కురుపాం / పార్వతీపురం: పెన్ పవర్, డిసెంబర్-16** గత సెప్టెంబర్ నెలలో ఉమ్మడి విజయనగరానికి చెందిన పార్వతీపురం జిల్లాకు సంబంధించి పంచాయతీ కార్యదర్శుల బదిలీల బాగోతంపై దర్యాప్తు జరపాలని జాతీయ మానవ హక్కుల కమిటీ, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు కోరారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల బదిలీలు ప్రభుత్వ గైడ్లైన్స్ కు విరుద్ధంగా జరిగాయంటూ ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ కే.హేమలతతో ఆయన మాట్లాడుతూ గత సెప్టెంబరు నెలలో జరిగిన పంచాయతీ కార్యదర్శుల బదిలీల ప్రక్రియలో అధికారులు అధికారులు దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. కొంతమంది ఉద్యోగులు ఇచ్చే ఆప్షన్లను సైతం పరిగణలోకి తీసుకోలేదన్నారు. అధికార బలం, రాజకీయ పలుకుబడి ఉన్న వారికే కోరిన స్థలాలకు బదిలీలు జరిగాయి అన్నారు. పూర్తిగా ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫార్సు లేఖలపైనే బదిలీలు చేశారన్నారు. బదిలీల విషయంలో పంచాయతీరాజ్ శాఖలో పారదర్శకత కాన రాలేదన్నారు. ఈ విషయంలో ఆ శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకోవాలన్నారు. సెప్టెంబర్ 22 తో బదిలీల ప్రక్రియ ముగిసిందన్నారు. ఆ సమయానికి ఇచ్చిన బదిలీ ఆర్డర్లను, గడువుముగిశాక మరికొద్ది రోజులు తర్వాత కొంతమంది ఆర్డర్లను మార్చారన్నారు. ఒకే కార్యదర్శికి, సెప్టెంబర్ 22 తేదీతో ముందు ఒక పంచాయతీకి బదిలీ చేస్తూ ఒక ఆర్డర్, మరి కొద్ది రోజులు పోయాక అదే కార్యదర్శి మరో పంచాయతీకి బదిలీ చేస్తూ మరో ఆర్డర్ ఇచ్చారన్నారు. ఒకే ఉద్యోగికి ఒకే తేదీతో రెండు ఆర్డర్లు ఏ విధంగా ఇస్తారని ప్రశ్నించారు. దీనికి ఉదాహరణగా పార్వతీపురం మండలంలోని లక్ష్మీనారాయణ పురం (ఎల్. ఎన్. పురం ), కొమరాడ మండలంలోని కొమరాడ, దళాయిపేట పంచాయితీలను పేర్కొన్నారు. నిబంధనలు ప్రకారం కాకుండా అంగబలం, అర్థబలం, రాజకీయ పలుకు బడికి తలొగ్గి అధికారులు బదిలీలు చేశారన్నారు. ముందు ఇచ్చిన ఆర్డర్ల ప్రకారం ఆయా పంచాయతీల కార్యదర్శులకు న్యాయం చేయాలన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. ఇప్పటికైనా బాధితులకు న్యాయం చేయని పక్షంలో రాష్ట్ర గవర్నర్, దేశ రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. ఈ విషయమై స్పందించిన డిఆర్ఓ హేమలత, విజయనగరం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామని హామీ ఇచ్చారు.

## శరభన్నపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 16:** మండలంలోని శరభన్నపాలెం రైతుసేవ కేంద్రంలో సోమవారం మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుకేంద్రం ప్రారంభించారు. దీనిలో భాగంగా - రైతులు ధాన్యం విక్రయించదలుచుకున్న వాళ్లు తేమ శాతాన్ని 17% ని కి మించకుండా జాగ్రత్తగా చూసుకొని సంభంధిత కేంద్రానికి ఇవ్వాలని, అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది చెప్పే సూచనలు రైతులు తగువిధంగా పాటించాలని కోరారు. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ఒక క్వింటాకు రూ. 2300 గాను నిర్ణయించడమైనదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ప్రజా ప్రతినిధులు,రైతులు మరియు వ్యవసాయశాఖ సిబ్బంది, ఎంపీఈవోలు సత్తిబాబు,మాధవి తదితరులు పాల్గొన్నారు.

# మీ భూమి మీ కోసం ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సు లో 25 ఆర్జీలు.





**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్ 16.**మోదపల్లి పంచాయితీలో పాడేరు ఎమ్మార్వో అధ్యక్షత వహించి ప్రభుత్వం డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు జరుగుతున్న రెవెన్యూ సదస్సులో సుమారు 25 ఆర్జీలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మరో మాట్లాడుతూ స్థానిక రైతులు పట్టాలు మార్పిడి చేసుకునేవారు ముటేషన్ చేసుకునేవారు గ్రామసభలోనే తమ వద్ద అధికారులు వచ్చి ఈ సమస్యలను పరిష్కారం చేస్తారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ సర్పంచ్ పాలికి లక్కు మాట్లాడుతూ ఇందులో ముఖ్యంగా రేషన్ కార్డులు కొత్తవి పిల్లలు అడ్డింగ్ అటవీ హక్కులు పట్టాలు కోసం ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారు. దానితోపాటు మా గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామకంత భూములు అలాగే ఇల్లు స్థలాలు లేని వారు చాలామంది ఉన్నారు గత ప్రభుత్వం కొన్ని రెవెన్యూ సమస్యలు ఐదు సంవత్సరాలలో పూర్తి చేయనవి చాలా ఉన్నాయి మా పంచాయతీ పరిధిలో
రీసర్వే అనేది పూర్తిస్థాయిలో విజయవంతం వాటికి ఈ కూటమి ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయాలని తెలియజేయడం జరిగింది.
మీ భూమి మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా లాండ్ గార్బింగ్ ఆక్ట్ (2024) ను ప్రవేశపెట్టింది. అందుకే ప్రతి ఒక్కరూ భూమిని ప్రాణంగా చూసుకుంటున్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో భూ కబ్జాలు ,రికార్డు మార్పులు, రీ సర్వే పేరుతో ఎన్నో కష్టాలు తెచ్చిపెట్టింది. దీంతో ప్రజలు తీవ్ర శోభ అనుభవిస్తున్నారు. భూ సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం ,దీనిని గమనించి ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్య పరిష్కార చేయాలనే కార్యక్రమం ప్రజలకు ఉపయోగపడుతుందని భావిస్తున్నాం అడంగల్ వన్ బి రిజిస్టర్ 22 ఏ జాబితాలను అందుబాటులో ఉంచాలని , 2019 కీ ముందు భూమి రికార్డులు ఎలా ఉన్నాయో ఇప్పుడు ఉన్నాయో లేదో పరిశీలించాలని, సదస్సులకు రెవెన్యూ, అటవీ దేవాదాయ ,రక్షక మండల గ్రామస్థాయి అధికారులు మా సమస్యలను పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కొర్ర మంగమ్మ ఉప సర్పంచ్ సూరిబాబు ,రాజరత్నం మండల డిటి, %=×% లు ,విఆర్ఓ లు ,డిఏ మోదపల్లి గుర్రగరువు, కాంగడ్డ కారుబంధ గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## సప్పర్ల బెల్ట్ షాపుపై సీలేరు పోలీసులు దాడి-ఒకరి అరెస్టు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ డిసెంబర్ 16:**గూడెం కొత్తవీధి మండలం గాలికొండ పంచాయతీ సప్పర్లలో బెల్ట్ షాపుపై సీలేరు ఎస్సై రవీంద్ర తన సిబ్బందితో ఆదివారం రాత్రి దాడి చేశారు. ఈ మేరకు బెల్ట్ షాపు నిర్వాకుని అరెస్ట్ చేసి అతని వద్ద ఉన్న మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నూతన మద్యం విధానంలో ప్రైవేటు దుకాణాలకు అనుమతిని ఇచ్చిన తర్వాత బెల్ట్ షాపులు నిర్వహణపై ప్రభుత్వం కఠినంగా నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ పలు ప్రాంతాలలో మాత్రం బెల్టు షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని బెల్ట్ షాపులు నిర్వహణపై అధికారులు నిఘా పెట్టారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం సీలేరు ఎస్సై రవీంద్ర ఆధ్వర్యంలో సప్పర్లలో బెల్ట్ షాపుపై దాడి చేసి నిర్వాహకుడు పండ రామకృష్ణను అరెస్ట్ చేసి 32 మద్యం బాటిల్స్ ని కూడా స్వాధీనం చేసుకున్నారు.

## జడ్పీ నిధులతో బోరు నిర్మాణం పనులను ప్రారంభించిన జడ్పిటిసి కిముడు శివరత్నం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ గొడుగు మామిడి గ్రామంలో జడ్పిటిసి నిధులతో నిర్మిస్తున్న బోరు నిర్మాణం పనులను జడ్పిటిసి కిముడు శివరత్నం,ఎంపీపీ బోయిన కుమారి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దామనపల్లి పంచాయతీ పరిధిలో జడ్పిటిసి నిధులతో పాడేరు శాసనసభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు సూచనల మేరకు గ్రామస్తులకు మెరుగైన మంచినీటి సదుపాయం కల్పించడానికి నాలుగు బోర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బోర్లను సక్రమంగా ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుందేరి రామకృష్ణ మాట్లాడుతూ జడ్పిటిసి నిధులతో గ్రామానికి మంచినీటి బోర్లు మంజూరు చేసిన జడ్పిటిసికి, ఎమ్మెల్యే మస్థిరస విశ్వేశ్వర రాజుకు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. మండల వైసిపి అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ మంచినీటి వనరులను సక్రమంగా వినియోగించుకోవాలని, అలాగే గ్రామాన్ని పరిశు



భ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి,స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ, వైసీపీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్,ఎంపీటీసీ భీమరాజు,ఉప సర్పంచ్ గెమ్మెలి చిలకమ్మా వైసీపీ నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మభూమి రుణం తీర్చేందుకు నడుం కట్టిన ప్రవాసాంధ్రులు...

- నాతవరం గ్రామానికి చెందిన ప్రవాసాంధ్రులు శెట్టి సతీష్,పైల వెంకటరమణ,పారుపల్లి కిరణ్.........
- వీరు ముగ్గురు కెఎస్ఆర్ టీమ్ గా ఏర్పడి అనేక సేవ కార్యక్రమాల నిర్వహణ........
- నాతవరంలో కెఎస్ఆర్ టీమ్ లో సౌజన్యంతో మెగా వైద్య శిబిరం..........

**నాతవరం పెన్ పవర్ (డిసెంబర్ 16):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజక వర్గంలోని మండల కేంద్రమైన నాతవరం గ్రామానికి చెందిన పారుపల్లి కిరణ్,శెట్టి సతీష్ , పైల వెంకటరమణ లు అమెరికా దేశంలో ఉద్యోగాలు చేస్తూ అక్కడ స్థిరపడ్డారు. అయితే మాతృభూమిపై వున్న మమకా రంతో వీరు ముగ్గురు పేర్లతో కెఎస్ఆర్ టీమ్ గా ఏర్పడి నర్సీపట్నం నియోజక వర్గంలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. ఇందులో భాగంగా నాతవరం మండల కేంద్రంలో గల మండల పరిషత్ పాఠశాల వద్ద కెఎస్ఆర్ టీం ఆధ్వర్యంలో వేణు గోపాల్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారం తో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దీనికి కెఎస్ఆర్ టీమ్ లో ఒకరైన ప్రవాసాంధ్రుడు పైల వెంకటరమణ ముఖ్య అతిథి గా విచ్చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడు తూ.. పేద ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో కెఎస్ ఆర్ టీమ్ పనిచేస్తుందని చెప్పారు. సోమవారం నిర్వహించిన మెడికల్ క్యాంపులో సుమారు 150 మందికి పైగా రోగులకు నిపుణులైన వైద్యులచే ఉచితం గా వైద్య సేవలు, మందులు పంపిణీ చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో ప్రతి మూ డు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరా లను నిర్వహిస్తామని వెంకట రమణ చెబు తున్నారు. గతంలో కేఎస్ఆర్ టీం తరపు న అనేక క్రీడా , సాంస్కృతిక పోటీలు,సా మాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కేఎస్ఆర్ టీం ద్వారా రానున్న సంక్రాంతికి జిల్లా స్థాయిలో క్రికెట్,కబడ్డీ,వాలీబాల్ క్రీడలను నిర్వహిస్తామని వెంక టరమణ తెలిపారు. ఈ టోర్నమెంటుకు సంబంధించిన తేదీలను త్వరలో ఖరారు చేస్తామని ఎన్నారై పైల వెంకటరమణ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వేణుగోపాల్ మల్టీ స్పె షాలిటీ ఆసుపత్రి ఎండి కె. శివకృష్ణ ,ఆర్థో పెడిక్ వైద్యులు



శృజన,గైనకాలజిస్ట్ వైద్యులు నివేదిత,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ పావని, మండల తెలుగు యువత అధ్యక్షులు శెట్టి లోవ,టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు శెట్టి నానాజీ, టిడిపి యువ నాయకులు చింతకాయల శ్రీను,అంకం రెడ్డి శ్రీరామమూర్తి, శెట్టి గోపి తదితరులు పాల్గొన్నారు.









# బాలరేవులకు బస్సు సౌకర్యం కల్పించండి..!

- ఆర్టీసీ జోనల్ చైర్మన్ దొన్ను దొరకు బూదరాళ్ల పంచాయతీ వాసుల వినతి



**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 16:** మండలంలోని అతి మారుమూల బూదరాళ్ల పంచాయతీ పరిధి సుమారు 30 గ్రామాలకు కేంద్రంగా ఉన్న బాలరేవుల గ్రామానికి మండల కేంద్రం నుండి ఆర్టీసీ బస్ సర్వీస్ సౌకర్యం కల్పించాలని పంచాయితీ వాసులు ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ దొన్నుదొరకు వినతినందించారు. బూదరాళ్ల పంచాయతీ సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ నేతృత్వంలో, ఆమె తనయుడు వార్డు మెంబర్ సాగిన సంజీవ్ సమక్షంలో పంచాయతీ వాసులంతా ఈ మేరకు ఆర్టీసీ చైర్మన్ కలిసి విన్నవించారు. బాలరేవుల గ్రామానికి ఆర్టీసీ బస్ సర్వీస్ ఏర్పాటు చేయడం వలన మారుమూలనున్న తమకు రవాణా సౌకర్యం అందుబాటులోనికి వస్తుందని గిరిజనులు అభ్యర్థించారు.
స్థానిక బూదరాళ్ల పంచాయితీ వార్డ్ సభ్యులు సంజీవ్, తేజ లు ఆర్టీసీ చైర్మన్ దొన్ను దొరను సోమవారం అరకువేలి లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కలిసి వినతి పత్రం అందజేశారు. త్వరలోనే బాలరేవుల గ్రామానికి బస్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని ఆర్టీసీ చైర్మన్ హామీ ఇచ్చినట్టు వారుతెలిపారు. ఈ కార్యక్రమంలో అరకువేలి మండలం, పెదలబుడు పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, చిన్నాలుదొర పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ రాజు, ఎంపీటీసీ రామన్న



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దారకొండ పంచాయతీలో పెంటలగేడ్డ గ్రామంలో మండల పరిషత్ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు, ఎంపీటీసీ మాడి రామన్న కొబ్బరికాయ కొట్టి పన్నులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీటీసీ నిధులతో సుమారు 100 మీటర్ల సిసి రోడ్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వీరమల్లు కృష్ణ, రౌతుల రాంబాబు, పిల్ల బుజ్జి, కూటమి నాయకులు పోతురాజు కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో సజావుగా రెవిన్యూసదస్సు



**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 16:** సోమవారం మండలంలోని కొయ్యూరు గ్రామ సచివాలయంలో నిర్వహించిన గ్రామరెవెన్యూ సదస్సు సజావుగా సాగింది. రైతుల నుండి వచ్చిన వినతులను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ– రైతుల నుండి స్వీకరించిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి గాను సాధ్యాసాధ్యాలను క్షుణ్ణంగా అన్వేషించనున్నట్లు తెలిపారు. సాధారణ వినతులను సుమారు 45 రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మా కాడ బాలరాజు, ఆర్ ఐ దొర, వీఆర్వో గంగాధర్, పంచాయతీ కార్యదర్శి, విలేజ్ సర్వేయర్లు లక్ష్మి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**నర్సీపట్నం, పెన్ పవర్ (డిశెంబర్ 16) :** నర్సీపట్నం ప్రభుత్వ హైస్కూల్లో 1988-89 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం బలిఘట్టం ఉత్తరవాహిని వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి గొర్లి రాజు, మొండెం పోతురాజు, బైపురెడ్డి గిరిబాబు, గుప్తా, బుచ్చి రాం ప్రసాద్ (ఎన్నారై) లు ఆర్గనైజర్లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారంతా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సందడి చేశారు. ఒకరికొకరు అప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అప్పుడు చదువు చెప్పిన మాస్టర్లు నాగేశ్వర రావు, అప్పలస్వామి, గంగాదరరావు, పైడిపునాయుడు, త్రినాదరావు దంపతులు, మూర్తి, జార్జి మాస్టా,లను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసి తమ గురు భక్తిని చాటుకున్నారు. పూర్వ విద్యార్థులు సుమారు 25 సంవత్సరాలు తరువాత కూడా తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను గుర్తుంచుకొని ఇప్పుడు పిలిచి తమను సత్కరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు జన్మనిచ్చిన తల్లిదండ్రులు తరువాత తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువుల మర్చిపోకూడదని అన్నారు. గురువులతో కలసి పూర్వవిద్యార్థులు అందరూ విందు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో..

● పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పంచకర్ల






**పెందుర్తి, పెన్ పవర్, డిసెంబర్ 16 :** జీవీఎంసీ 94 వ వార్డులో స్థానిక కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుమారు రూ.50 లక్షల జీవీఎంసీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు శంకుస్థాపన చేశారు. వీరితోపాటు జోనల్ కమిషనర్ హైమావతి, వార్డ్ అధ్యక్షులు గంట్ల దివాకర్, పిన్నింటి పార్వతి, సేనతి దేవుడు, పిల్లా జగన్మోహన్ పాత్రుడు, త్రిబుల్ ఎస్ రమేష్, శ్రీను యాదవ్, లక్కీ గోవింద, మామిడి కిరణ్, మరియు పెందుర్తి మండలం ఉమ్మడి ఎన్డిఎ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు శంకుస్థాపన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ శ్రావణి



**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 16 :** ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు వర్ధంతిని అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్ డివిజనల్ డీఎస్పీ ఎం.శ్రావణి జిల్లా పోలీస్ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించి, మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎస్పీ సందేశం ఇస్తూ..భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధన కోసం ఆమరణ దీక్ష చేపట్టి, ప్రాణాలను అర్పించి, అమరజీవిగా నిలిచిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములన్నారు. మహాత్ముడు భోదించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన ఘనత శ్రీరాములదన్నారు.

స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీ వెంట నడిచి, సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని, జైలుశిక్ష అనుభవించారన్నారు. అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాముల త్యాగాలను గుర్తిస్తూ నెల్లూరు జిల్లాకు 2008లోనే పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేసారన్నారు. అటువంటి మహనీయుడు వర్ధంతి రోజున స్మరించుకోవడం, నివాళులు అర్పించడం మనందరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పట్టణ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి, మౌనం పాటించి, ఘనంగా నివాళులు అర్పించారు.

# జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 35 ఫిర్యాదులు





**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 16 :** ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించ వలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు.

ఈరోజు జిల్లా పోలీసు కార్యలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన 35 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మరియు అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం. దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు మరియు ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు.



# శ్రీ స్వామివారి సన్నిధిలో నెలగంట మ్రోగింది.. ధనుర్మాసం ప్రారంభమైంది







**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 16 :** శ్రీ వరహలక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంనందు, ధనుర్మాసం ప్రారంభ సందర్భముగా ఆలయ కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు ఆదేశాల మేరకు, సోమవారము ఉదయం గం.6.35 నిలకు శ్రీ స్వామివారి సన్నిధిలో (నెల గంట పెట్టుట) ఆలయ స్థానాచార్యులు టిపి రాజగోపాల్ ఉప ప్రధానార్చకులు సీతారామాచార్యులు ధనుర్మాస ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ స్వామివారి సన్నిధిలో తేది.31.12.2024 నుండి తేది.17.01.2025 వరకు పగల్ పత్తు ఉత్సవములు, ముక్కోటి ఏకాదశి, ధారోత్సవములు,కనుమ పండుగ సందర్భముగా ప్రతి రోజు ఉదయం దేవాలయంలో శ్రీ స్వామివారి తిరువీధి, విశేష ఉత్సవములు నిర్వహించబడనని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు తెలిపారు.

# పద్మనాభ నగర్లో నివాసముంటున్న అందరి స్థలాలు రిజిస్ట్రేషన్లు చేయాలి



యువజన సేవా సంఘం అధ్యక్షులు నందవరపు సోములు

**గోపాలపట్నం, పెన్ పవర్, డిసెంబర్ 16 :** జీవీఎంసీ, 92 వ వార్డు, పద్మనాభ నగర్ గ్రామం ఏర్పడి 48 సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ స్థానిక నివాస స్థలాలు రిజిస్ట్రేషన్ కాకపోవడం శోచనీయమని పద్మనాభ నగర్ గ్రామ అభ్యుదయ యువజన సేవా సంఘం అధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. ఈ సందర్భంగా పద్మనాభనగర్లో సంఘం కార్యవర్గ సమావేశంలో నందవరపు సోములు మాట్లాడుతూ 1976 సంవత్సరంలో మహాద్రి గెడ్డ రిజర్వాయర్ నిర్మాణం కొరకు నాడు గ్రామ వాసుల ఇండ్ల స్థలాలు, పంట పొలాలు సర్వస్వం ప్రభుత్వం తీసుకొని, మేహాద్రి గెడ్డ రిజర్వాయర్ డాం నిర్మించిందన్నారు. నాడు పొలాలు, ఇండ్ల స్థలాలు త్యాగం చేసిన గ్రామస్తులకు ఎకరాకు 2వేలు, 240 గజాల ఇంటి స్థలం మాత్రమే ఇవ్వడం జరిగింది. ఇంటి స్థలాలకు నాడు ఎల్. పి. సి. లు మాత్రమే ఇచ్చి పట్టాలు తర్వాత ఇస్తామన్నారు. నేటికి 48 సంవత్సరాలు పూర్తయినప్పటికీ రిజిస్ట్రేషన్ అయ్యే పట్టాలు ఇవ్వలేదు. పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయమై తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా సర్వస్వం డ్యామ్ నిర్మాణానికి ప్రజల కోసం ప్రభుత్వానికి త్యాగం చేసిన పద్మనాభ నగర్ గ్రామవాసుల ఇండ్ల స్థలాలు రిజిస్ట్రేషన్లు అయ్యేటట్టు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, రేపు కంపరపాలం కాలనీలో జరుగు రెవెన్యూ సదస్సులో విన్నవించుటకు గ్రామ అభ్యుదయ యువజన సేవా సంఘ సభ్యులు తీర్మానం చేశారు. అలాగే గ్రామంలో ఉంటున్నవారు కూడా ఈ సదస్సులో పాల్గొని తమ ఇబ్బందులు తెలియజేయుటకు తీర్మానించారు .

సంఘం గౌరవ అధ్యక్షులు సాలాపు శ్రీనివాసరావు, కంపర అప్పారావు, గనిశెట్టి అప్పలరాజు, కంచిపాటి నాగరాజు, వల్లూరి జగదీష్ చంద్రశేఖర్, కంచిపాటి వెంకటరమణ, నందవరపు హరనాథ్, కంపర కనకరాజు, కట్ట పెంటయ్య, మనోజ్ కుమార్, మత్స్యపురి గౌరీ ప్రసాద్, పిల్ల వెంకటరమణ, ఏ.వీ సూర్యనారాయణ దమ్ము శ్రీను, రమేష్, ప్రసాదు, సాలాపు ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## అల్లూరి జిల్లా పాడేరు లో మెగా జాబ్ మేళా డాక్టర్ పి రోహిణి నైపుణ్యాభివృద్ధి అధికారి వెల్లడి



**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్16**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (%ఞూూాణజ%),జిల్లా ఉపాధి కార్యాలయం మరియు సీడాప్ సంయుక్త ఆధ్వర్యం లో %+వీ= ాశీశ్రీవ్‌వఎష్టఅఱఎ జశీశ్రీశ్రీవస్త్రవ%,పాడేరు నందు ఈనెల19వ తేదీన (గురువారం) ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు 4 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు %ణతీ=%.రోహిణి ,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, %ఞూూాణజ% తెలిపారు.ఈ మినీ జాబ్ మేళా లో రుద్ర కోపరటివ్ సర్వీసెస్,డెలివరీ,%చీూ% ఇన్స్ట్రుమెంట్స్, ఎయిర్టెల్ ప్రెమెంట్స్ బాంక్ కంపనీలు పాల్గొంటున్నాయి.

జిల్లాలోని 18 సం,, నుండి 30సం,,మధ్య గల పదవ తరగతి ఇంటర్మీడియట్,డిగ్రీ ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూ కు పాన్ కార్డు,ఆధార్ కార్డు సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు . ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10,000/- నుండి 15,000 వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని %ణ=%. రోహిణి , జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, %ఞూూాణజ% తెలిపారు. మరిన్ని వివరములకు %ఒఒ.ఖఱఅజూబఅఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% లేదా 6302 636 174, 9398338105 సంప్రదించగలరు.

## తోడు స్వచ్ఛంద సేవా సంఘం చేయూత :-

చైర్మన్ దురియా పుష్పలత, హేమంత్



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 16:-**చింతపల్లి పంచాయితీ, గ్రామం చెందిన పెదపూడి మధు కుమార్తె పెదపూడి వర్షిని అనారోగ్యం గురి కావడంతో విశాఖపట్నంలో మెరుగైన వైద్యం నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో జాయిన్ చేసినారు , విషయం తెలుసుకున్న తోడు స్వచ్ఛంద సేవా సంఘం చైర్మన్ మరియు చింతపల్లి పంచాయతీ సర్పంచ్ అయినా దురియా పుష్పలత, తోడు స్వచ్ఛంద సేవా సంఘం వైస్ చైర్మన్ హేమంత్ మరియు సంఘ సభ్యులు ముత్తా శ్రీను, నమ్మి శ్రీను, పాల్గొని వర్షిణి వైద్యం నిమిత్తం ఆర్థిక సహాయం అందచేశారు. పెదపూడి మధు మాట్లాడుతూ తోడు స్వచ్ఛంద సేవా సంఘం చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులకు, రుణపడి ఉంటానని తెలియజేశారు

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 16 :** దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## విద్యుత్ కొరత గ్రామంలో ఉండకూడదు కార్పొరేటర్ గల్లా చిన్న



**ములగాడ,పెన్ పవర్, డిసెంబర్. 15 :**
పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీ.వీ.ఎం.సీ 63 వ వార్డు చింతల గ్రామంలో జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్ గల్లా చిన్న ముందస్తు చర్యలు చేపట్టారు. ఆ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వచ్చే వేసవి తాపానికి గ్రామంలో విద్యుత్ కొరత విద్యుత్ సమస్యలు ఉండకూడదని ముందస్తు చర్యగా ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఉన్న మరమత్తు పనులు వేగవంతం చేశారు. సోమవారం దగ్గరుండి జరు గుతున్న పనులను ఎన్డీఏ కూటమి నాయకులు సమన్వయంతో ఆయన స్వయంగా పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభు త్వ విప్ ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు వేగాన్ని పుం జుకున్నాయని ఆయన అన్నారు. కొండ ప్రాంతం కావడంతో రిటైనింగ్ వాల్సు మంచినీటి కొళా యిలు సమస్యలు సాధ్యమైనంత వరకు పూర్తి చేశామని తెలియజేశారు. గ్రామ చివరి వరకు ఎలాంటి సమస్య ఉన్న తమ కార్యాలయం ద్వా రా పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు వరకు ప్రజా సమస్యలపై కార్యాలయం లోనే ఉంటున్నామని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో నర్సింగరావు,గుడేల కృష్ణ రాజారావు, బాబురావు,రవణ,ఆనంద్ , విద్యు త్ సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

## గిరిజన సహకార సంస్థ కాఫీగింజలుకొనుగోలు ఈనెలఆఖరినుండిప్రారంభం:

జీసీసీ డీఎం దేవరాజు.



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 16:-**చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఈనెలాఖరు నుంచి కాఫీ గింజలు కొనుగోలు ప్రారంభిస్తామని గిరిజన సహకార సంస్థ డి .ఎం.పి. దేవరాజు అన్నారు. సోమవారం పెదబరడ, కొండంచుల గ్రామాల్లో గిరిజన రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా డీఎం మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈఏడాది కూడా గిరిజన సహకారం సంస్థ ద్వారా గిరిజన రైతులకు గరిష్ఠ ధరలు అందించడం జరుగుతుందన్నారు. ఈఏడాది కాఫీ దిగుబడులు ఆలస్యం కావడం వల్ల రైతులు పండ్ల సేకరణ ఆలస్యమవుతుందన్నారు. రైతులు నాణ్యమైన పండ్లను సేకరించి పార్చిమెంట్ చేసుకోవాలన్నారు. మార్కెట్లో పార్చిమెంటుకు అధిక ధర లభిస్తుందన్నారు. జీసీసీ ద్వారా కిలో పార్చిమెంట్ రూ.285, చెర్రీ రూ.150, రొబస్ట్రా రూ.80 ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు జీసీసీ చెల్లిస్తున్న ధర కంటే తక్కువగా మార్కెట్లో గింజలను విక్రయించుకోరాదన్నారు. రైతులు జీసీసీ ద్వారా మార్కెటింగ్ చేసుకోవడం వల్ల మంచి ధర పొందవచ్చునన్నారు. దళారీలను ఆశ్రయించి నష్టపోరాదన్నారు. జీసీసీ సిబ్బంది రైతుల గృహాల వద్దకు వచ్చి కాఫీ గింజలను కొనుగోలు చేస్తారన్నారు. ఈఏడాది సబ్ డివిజన్ పరిధిలో 650 మెట్రిక్ టన్నుల గింజల కొనుగోలు లక్ష్యంగా చేసుకోవడం జరిగిందన్నారు. గిరిజన రైతులు జీసీసీ సేవల ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వివిధ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన ఈవో

**ఉత్తరద్వార దరిక్షణానికి ఏర్పాట్లపై సమీక్ష**





**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 16 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం సింహాచలంలో జనవరి 10వ తేదీన స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ముక్కోటి ఏకాదశి సందర్భముగా వివిధ విభాగముల అధికారులతో మరియు దేవస్థానం సెక్షన్ హెడ్స్ తో ఈ రోజు ఉ.11గం.లకు కొండ దిగువ విజయరామరాజు కార్యాలయం నందు ఆలయ కార్య నిర్వహణాధికారి వి. త్రినాధరావు అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది . సదరు సమావేశము నందు ఆలయ స్థానాచార్యులు స్వామి వారికి జరుగు వైదిక పరమైన కార్యక్రమాలను వివరించారు. 2025 జనవరి 10న శుక్రవారం తెల్లవారుఝామున 1.గం. నుండి 4 వరకు సుప్రభాతం, ఆరాధనసేవ. తెల్లవారుఝామున 3.30 నిల నుండి 4.15 నిల వరకు అయ్యవారిసేవ, 4.15 ని.ల నుండి 4.30ని.ల వరకు ప్రధాన దేవాలయము నందు గల ఉత్తరద్వారం నందు అనువంశీక ధర్మకర్త వారి పూజ ఇతర వైదిక పరమైన కార్యక్రమములు. ఉదయం 5 గం.ల నుండి 10.30ని.ల వరకు ఉత్తర రాజగోపురం నందు భక్తులకు ఉత్తరద్వార దర్శనములు లభించును. ఉదయం గం.10.30 ని.ముల నుండి గం.11,30 ని.ల వరకు గ్రామ తిరువీధి. మధ్యాహ్నం గం.2.ల నుండి సా.గం.4ల వరకు మహానివేదన, పవళింపు, మధ్యాహ్నం గం.2.ల నుండి సా. గం.4 ల వరకు భక్తులకు దర్శనములు లభించవు. సాయంత్రం గం.4ల నుండి గం.7 ల వరకు శ్రీస్వామి వారి దర్శనములు లభించును. రాత్రి గం.7.లకు నుండి ఆరాధన సేవ, రాత్రి గం.7.ల తరువాత భక్తులకు శ్రీస్వామివారి దర్శనములు లభించవు, ఈరోజు నిత్య కళ్యాణముతో సహా అన్ని ఆర్జిత సేవలు రద్దు చేయబడును. జనవరి 9 సా గం.6లకు శ్రీస్వామివారి దర్శనములు నిలుపుదల చేయబడును. ఆ రోజు రాత్రి గం.7.లకు జరుగు ఆరాధనం టిక్కెట్లు రద్దు చేయబడును.

**ఉత్తరద్వార దర్శనం:**

జనవరి 10 తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భముగా తెల్లవారుఝామున గం.4.15 నిల నుండి గం.4.30 ని.ల వరకు దేవాలయ ఉత్తరద్వారం నందు సాంప్రదాయ ప్రకారం వైదిక పరమైన కార్యక్రమములు జరుగును. తదుపరి శ్రీయుత వ్యవస్థాపక ధర్మకర్త వారి దర్శనము, అనంతరము ఉదయం గం.5.00ల నుండి గం.10.30ని.ల వరకు ఉత్తర రాజగోపురం నందు భక్తులకు శ్రీస్వామివారి దర్శనములు కల్పించబడని ఆలయ ఈవో త్రినాధరావు తెలిపారు. అనంతరము
ముక్కోటి ఏకాదశి సందర్భంగా సుమారు 45 వేలుకు పైగా భక్తులు శ్రీ స్వామివారి దర్శించుకొనుటకు వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి బందోబస్తు అందించవలసిందిగాను మరియు ట్రాఫిక్ నియంత్రణ కొరకు అవసరమైన ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయవలసిందిగా గోపాలపట్నం పోలీస్ శాఖ వారిని కోరారు. అలాగే జివిఎంసి వారు భక్తులకు వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీటిని సరఫరా చేయుటకు కొండ దిగువున పారిశుద్ధ్య నిర్వహణను చేయవలసిందిగాను, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ వారు సుమారు మూడు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయవలసిందిగాను, ఫైర్ సర్వీస్ వారు అవసరమైన అగ్నిమాపక వాహనమును సిబ్బందిని కొండపైన ఉంచవలసిందిగాను, ఆర్టిసి వారు ముక్కోటి ఏకాదశి రోజున రాత్రి భక్తుల రద్దీ తగ్గే వరకు ఆర్టీసీ బస్సులను తిప్పవలసిందిగా తెలిపారు. మరియు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు 9 తేదీ సాయంకాలం నుండి పదో తారీకు సాయంత్రం వరకు మద్యపానం అమ్ముటకు గాని సేవించడం గాని అవకాశం లేకుండా చెయ్యాలని, వివిధ శాఖల సమన్వయంతో స్వామివారి ముక్కోటి ఏకాదశి జయప్రదం చేయాలని ఆలయ కార్యనిర్వహణాధికారి వి. త్రినాధరావు కోరారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజిన్ శ్రీనివాసరాజు రాంబాబు, ఏఈఓ రమణమూర్తి, ఆనంద్ కుమార్, రాజేంద్ర కుమార్, డిఈ హరి, ఏఈ తాతాజీ మరియు పర్యవేక్షణ అధికారులు, పిల్లా శ్రీనివాస్, పాలూరి నర్సింగరావు, సునీల్, విక్రమ్, రాజ్యలక్ష్మి మరియు సంబంధిత డిపార్ట్మెంట్ లకు చెందిన ప్రొహిబిషన్ అండ్,ఎక్సైజ్ సూపర్డెంట్ బి ఈశ్వరరావు , సిఐ పెందుర్తి ఎం సరోజినీ దేవి, డిసిఎస్ గవర్నమెంట్ హాస్పటల్ సింహాచలం డాక్టర్ రామారెడ్డి, డిప్యూటీ సి టి ఓ విశాఖపట్నం ఏపీఎస్ఆర్టీసీ జి సత్యనారాయణ, గోపాలపట్నం సిఐ జి అప్పారావు మరియు ఎస్ఐ అప్పలనాయుడు సిహెచ్ రమణ, ఫైర్ ఆఫీసర్ కె వి టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## జీవీఎంసీ అభివృద్ధి నిధులతో సీసీ రోడ్లకు..



● శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ బొమ్మిడి రమణ





**ఎన్ఏడి, పెన్ పవర్, డిసెంబర్ 16 :** జీవీఎంసీ, 90వ వార్డ్, విమానగర్ వెస్ట్ లేన్ నెంబర్ 4 మరియు కాలనీలోని పలు చోట్ల సీసీ రోడ్ గుంతలు పడి రాక పోకలకు ఇబ్బందికరంగా మారడంతో స్థానిక కాలనీ రెసిడెన్షియల్ అసోసియేషన్ ప్రతినిధులు సమస్యను వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ దృష్టికి తీసుకురాగా, ఈ సమస్యపై ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు సూచన మేరకు రూ.12.85 లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయించి, నూతన సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. వార్డ్ లోని బుచ్చిరాజుపాలెం, రెడ్డివీధి, శ్రీ రామ బాలభక్త సేవా సంఘం విన్నపం మేరకు రెడ్డివీధిలో పర్యటించి, సంఘం ద్వారా సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం ఏఈ వెంకట్ లక్ష్మీ, విమానగర్ రెసిడెన్షియల్ అసోసియేషన్ అధ్యక్షులు గొట్టిపాటి సురేష్, వి రమేష్, బుచ్చిరాజుపాలెం, రెడ్డివీధి రామబాల భక్త సేవా సంఘం అధ్యక్షులు పురెడ్డి చంటి రెడ్డి, కార్యదర్శి బోర రమేష్, ప్రతినిధులు పురెడ్డి పురెడ్డి ఎల్లయ్య రెడ్డి, పైడిరెడ్డి, పురెడ్డి చక్రవర్తి రెడ్డి, గొందేసి అప్ప రావు రెడ్డి, నీలపు రఘునాథరెడ్డి, జీవీఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ లు రామకృష్ణ, శ్రీను, స్థానిక నాయకులు వార్డ్ కార్యదర్శి కలిశెట్టి కానకరావు (కేకే), ఏఎస్ఆర్ శ్రీను, వేముల నర్సింగ్ రెడ్డి, అబ్దుల్ బషీర్, శ్యామ్ సుందర్ , తాడివలస వెంకట్రావు, తిరుమరెడ్డి హరి, పోతల సతీష్, అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## పాడేరు పరిధిలో రెవెన్యూ సదస్సుకు 48.ఫిర్యాదులు.తాహసిల్దార్ వి.త్రినాధరావు నాయుడు పత్రిక ప్రకటన.






**పాడేరు, పెన్ పవర్ డిసెంబర్ 16:**భూ సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుకు 48 ఫిర్యాదులు అందాయని తాహసిల్దార్ వి.త్రినాధరావు నాయుడు తెలిపారు . సోమవారం మినుములూరు, వంట్లమామిడి గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు.ప్రజల నుండి వినతలు స్వీకరించి ప్రజల సమస్యలను సావదానంగా విన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు, భూ ఆక్రమణలు, సరిహద్దు సమస్యలు పై ఫిర్యాదులు అందాయని చెప్పారు.భూ సమస్యలన్నిటికీ పరిష్కార మార్గాన్ని చూపిస్తామని పేర్కొన్నారు. ప్రతి సమస్యను నిర్దిష్టమైన గడువులోగా పరిష్కరిస్తామని చెప్పారు.
ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, సర్వే సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికుల పై ప్రత్యేక నిఘు -మహిళ పోలీస్ మల్లేశ్వరి




**ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం డిసెంబర్ 16 నుంచి 20వ వరకు కొనసాగింపు**




**విశాఖ దక్షిణం,పెన్ పవర్, డిసెంబర్ 16 :**దక్షిణ నియోజకవర్గం జగదాంబ జంక్షన్ మసీదు పరిసర ప్రాంగణంలో సోమవారం బాల కార్మికు లను గుర్తించే క్రమంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ. యుక్త వయసులో క్రీడలకు చదువుకు బానిస లు అవ్వలే తప్ప బాల కార్మికులుగా అవతారం ఎత్తుతున్నారు కొంతమంది చిన్నారులు. ఆర్థి కంగా స్తోమత లేని తల్లిదండ్రులు వాళ్లకి ఉపాధి బాట పట్టే విధంగా ప్రోత్సహిస్తున్నారు. అలాంటి చిన్నారులు మళ్ళీ బడిబాట పట్టేందుకు ఆపరే షన్ స్వేచ్ఛ పేరుతో డిసెంబర్16 వ నుంచి 20 వ తారీకు వరకు సిటీ పోలీస్ కమిషనర్ శంకర్ బగ్చి ఆదేశాల మేరకు సిటీలో స్పెషల్ డ్రైవ్ ని ర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. మ హిళ పోలీస్ మల్లేశ్వరి తెలియపరచిన వివరా లు ఈ విధంగా ఉన్నాయి.ఈ మేరకు సోమవా రం షాపుల్లో బాల కార్మికులను విధుల్లోకి చేర్చు కోవడం చట్టరీత్యా నేరమని సూచించారు. చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణ షాపుల్లో అలాంటివారు కనిపిస్తే వెంటనే తమకు సమా చారం ఇవ్వాలని ఆమె కోరారు. బాలలకు బం గారు భవిష్యత్తు చదువుతోనే ఏర్పడుతుం దని ఆమె అన్నారు. మసీదు పరిసర ప్రాంగణం లో ఓ చిన్నారిని గుర్తించిన ఆమె ఆ చిన్నారికి ఈ విధంగా కితాబులు ఇచ్చారు. భవిష్యత్తులో ఉ న్నతంగా చదువుకోవాలని అలాంటప్పుడు ఇ లాంటి షాపులు 100 నువ్వే పెడతావని ఇప్పు డు నీ విధులుని విరామమిచ్చి ఉన్నత చదు వులకు ప్రణాళిక ఏర్పరచుకోమని విద్యార్థికి తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో లేబర్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ వేదికగా రేషన్ బియ్యం అక్రమ రవాణా

- అక్రమ రవాణాలో అధికార పార్టీ ముఖ్యనేత బంధువు
- బియ్యం అక్రమ రవాణాకు అధికార పార్టీ అండదండలు
- వారి కనుసన్నల్లోనే విదేశాలకు బియ్యం ఎగుమతులు
- మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఫైర్
- విశాఖపట్నంలో చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ప్రెస్‌మీట్.
- విశాఖలో మంత్రి తనిఖీ చేసిన బియ్యం చైనాకు ఎగుమతి
- 10,600 టన్నుల తరలింపులో టీ.డీ.పీ ముఖ్యులు
- ఆ వివరాలు మంత్రి వెల్లడిస్తారా? మమ్మల్ని చెప్పమంటారా?.
- ప్రజల దృష్టి మరల్చడానికే మా పార్టీపై నిందలు
- ప్రెస్‌మీట్‌లో తేల్చి చెప్పిన కరణం ధర్మశ్రీ

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం డిసెంబర్ 16 :** విశాఖ పోర్టు వేదికగా రేషన్ బియ్యం అక్రమ తరలింపులో కూటమి నాయకుల హస్తం ఉందని వైయస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆరోపించారు. విశాఖలో మంత్రి నాదెండ్ల మనోహర్ విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ (వీసీటీపీ ఎల్)లో తనిఖీ చేసి పక్కనే ఉన్న రెండు వేర్‌హౌజ్‌లు ఎందుకు వదిలేశారని ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీ ముఖ్యనేత బంధువుది కావడం వల్లే వాటిలో తనిఖీలు చేయలేదా అని నిలదీశారు. వెంటనే ఆ వేర్‌హౌజ్‌ల వివరాలు వెల్లడించాలని విశాఖలో మీడియాతో మాట్లాడిన కరణం ధర్మశ్రీ డిమాండ్ చేశారు.కరణం ధర్మశ్రీ ప్రెస్‌మీట్ పాయింట్స్:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ఆరు నెలల్లో ప్రజలను ఉద్ధరించింది శూన్యం. ప్రతి దానికీ గత ప్రభుత్వాన్నే నిందిస్తూ, తమ వైఫల్యాలు కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తు న్నారు.విశాఖ పోర్టు నుంచి రేషన్ బియ్యం అక్రమ రవాణా ఆరోపణలు.కేవలం వైయస్సార్‌సీపీ మీద బురద చల్లడానికి చేస్తున్న దుష్ప్ర చారం. నిజానికి ఈ విషయంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు యథేచ్ఛగా బియ్యం అక్రమ రవా ణా చేస్తుంటే, వారు చెప్పినట్టు ఒక్కరి మీదనైనా ఉక్కుపాదం మోపారా?ఆరోజు కాకినాడ పోర్టుకి తనిఖీకి వెళ్లిన మంత్రి నాదెండ్ల మనోహర్, టీడీ పీ మంత్రికి చెందిన షిప్‌ను తనిఖీ చేయకుండా ఎందుకు వదిలేశారు?. బియ్యం అక్రమ రవాణా చేసే వారి తాట తీస్తామన్న ఆయన మాటలన్నీ తాటాకు చప్పుళ్లే. అవన్నీ కాలయాపన కోసం చేస్తున్న డ్రామాలే.విశాఖ నుంచి అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే రేషన్ బియ్యం అక్రమంగా విదేశాలకు రవాణా చేస్తున్నట్లు నిరూపించడా నికి మేము సిద్ధం. బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న టీడీపీకి అనుకూలమైన వ్యక్తుల వివరాలన్నీ మాకు తెలుసు.అలాంటిది ప్రభు త్వం తన యంత్రాగంతో విచారణ జరిపించి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?. విశాఖ పట్నం పోర్టు అథారిటీ (వీపీఏ)కు అనుబంధం గా విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ (వీసీటీపీఎల్) పని చేస్తోంది. ఇక్కడి నుంచే వివిధ దేశాలకు ఎగుమతి దిగుమతులు జరుగు తుంటాయి.కంటైనర్ కార్గోకు సంబంధించి కంటైనర్ ఫ్రీట్ స్టేషన్లు (సీఎఫ్ఎస్) ఉంటాయి. ఈనెల 9న మంత్రి నాదెండ్ల సీఎఫ్ఎస్‌లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.అక్కడి బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిందని, అందుకే వెంటనే దాన్ని సీజ్ చేయాలని ఆదేశించారు.కానీ పక్కనే ఉన్నమరో రెండు వేర్‌హౌజ్‌లను మాత్రం పట్టించుకోకుండా వదిలేశారు. నిజానికి అక్కడే కోట్ల విలువైన వేల టన్నుల రేషన్ బియ్యం ఉంది. ఆ విషయం తెలిసే, మంత్రి అక్కడికి వెళ్లలేదు.బ్రోకర్ సంస్థ లతో కుమ్మక్కై , అది పీడీఎస్ బియ్యం అని తెలిసినా తనిఖీ చేయకుండా వెళ్లపోయా రు. దీని వల్ల బియ్యం అక్రమ రవాణాకు ప్రభు త్వ పెద్దలే కవచంలా దగ్గరుండి ప్రోత్సహిస్తున్న ట్టు అర్థమైపోతోంది. బియ్యం అక్రమ రవాణాలో మంత్రి సామాజికవర్గానికి చెందిన వ్యక్తి విశాఖ లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన ద్వారా రేషన్ బియ్యాన్ని సీఎఫ్ఎస్‌కి పంపించి యథేచ్ఛగా కంటైనర్లు దేశం దాటిస్తున్నారు.




టీ.డీ.పీ సానుభూతిపరుడిగా ఉండి షిప్పింగ్ వ్యవస్థను శాసించే స్థాయిలో ఉన్న ఆ వ్యక్తి ఇప్పటికే 60 కంటైనర్లలో బియ్యం తరలించగా, మరో 110 టన్నులు తరలిస్తున్నారు. మొత్తం 10,600 టన్నుల బియ్యం దేశం దాటిస్తున్నారు. మరో వారంలో 90 కంటైనర్లలో బియ్యం తర లించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. కాగా,డిసెంబర్ 9న 483 టన్నుల బియ్యాన్ని సీజ్ చేయాలని ఆదేశించిన మంత్రి, 48 గంటల్లో దానికి సంబంధించిన డాక్యుమెంట్లు, బిల్లులు సమర్పించాలని కోరినా, ఇప్పటికీ దానిపై ఎలాంటి స్పందన లేదు.ఇంత అడ్డగోలుగా బి య్యం అక్రమ తరలిస్తున్న విషయం మాలాంటి వారికే తెలుస్తున్నప్పుడు మంత్రిగా అధికారం చెలాయిస్తున్న వ్యక్తికి ఎందుకు తెలియడం లేదు?. వేల కోట్ల విలువ చేసే బియ్యం మీ కనుసన్నల్లో విదేశాలకు అక్రమంగా తరలిపో తుంటే మామీద ఆరోపణలు చేయడం సబ బేనా?.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రేషన్ బియ్యం అక్రమ తరలింపును అడ్డుకో వాలని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కోరారు.

## 18 న ఎస్సీ వర్గీకరణ ఒన్ మేన్ కమిషన్ జిల్లాకు రాక

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, డిసెంబర్ 16 :** భారత అత్యున్నత న్యాయ స్థానం ఆదేశాల మేరకు షెడ్యూల్ ఉపకులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ బుధవారం జిల్లాలో పర్యటించనుంది. ఈ ఏకసభ్య కమిషన్ ఉదయం 11.00 గంట లకు జిల్లాకు చేరుకుంటారు. అప్పటి నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు వివిధ విభా గాల జిల్లా స్థాయి అధికారులతో కలెక్టరేట్‌లో సమావేశం అవుతారు. అనంతరం ప్రజలు, కుల సంఘాల ప్రతినిధుల నుంచి వినతులు, మెమో రాండంలను స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ సోమవారం ఓ ప్రకట నలో తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ఆధార్ సెంటర్

- ఐదు సంవత్సరాలు లోపు ఆధార్ నమోదు.
- 17, 18, 19, 20వ తేదీ వరకు మండల పరిధిలో ఆధార్ కేంద్రాలు నిర్వహణ.
- ఎం.పీ.డీ.వో . యు. ఎస్. వి. శ్రీనివాసరావు.



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 16:-** ఈనెల 17 నుండి 20 తేదీ వరకు 0.5సంవత్సరాల పిల్లలకుకొత్తఆధార్ నమోదు,బయోమెట్రిక్ మరియు అప్డేట్లను పూర్తి చేయవలసిందిగా ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసిన సెక్రటేరియట్ డిజిటల్ అసిస్టెంట్లను ఎంపీడీవో శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు. మండలంలో సెక్రటేరియట్ పరిధిలో నాలుగు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 17, 18, 19, 20 తేదీలలో, అన్నవరం, చౌడుపల్లి 2, కొత్తపాలెం 2, తమ్మింగుల ఆధార్ కేంద్రాలు నిర్వహించి 0.5 పిల్లల కు కొత్త ఆధార్ నమోదు బయోమెట్రిక్ మరియు డాక్యుమెంట్ల అప్డేట్ ఆధార్ మొబైల్ క్యాంపులను నిర్వహిస్తారని, దీనికిమండల పరిధిలో గల నాలుగు ఆధార్ సెంటర్స్ అన్నవరం ,చౌడేపల్లి 2, కొత్తపాలెం 2, తమ్మింగుల డిజిటల్ అసిస్టెంట్లతో పాటు, సిడిపిఓ ఐసిడిఎస్ చింతపల్లి వారి ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో ఆధార్ క్యాంప్ నిర్వహించుటకు 0.5 సంవత్సరాల వయసు గల పిల్లలను గుర్తించి అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ఆధార్ కేంద్రానికి తీసుకురావడానికి సహకరించవలసిందిగా ఆయన సూచించారు. ఈ ఆధార్ మొబైల్ క్యాంపులను మండలంలోని 0.5 పిల్లల తల్లిదండ్రులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పి.జి.ఆర్.స్. ఒక గోల్డెన్ డే గా పరిగణన





- దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక కౌంటర్లు
- జీ.వీ.ఎం.సీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 16 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రం లో ప్రతిష్టా త్మంగా నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఒక " గోల్డెన్ డే " గా పరిగ ణన లోకి జి.వి.ఎం.సి తీసుకుంటుందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నా రు. సోమవారం ఆయన జీ.వీ ఎం.సీ ప్రధాన కార్యాలయం సమావేశం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిష్టాత్మంగా నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమము ను ఒక గోల్డెన్ డే గా పరిగణన లోకి తీసుకోవా లని కలెక్టర్ల సమావేశంలో తెలిపారన్నారు. ఆ దిశగా జివిఎంసి అధికారులు ప్రజా సమస్యల ను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని తెలిపారు. అలాగే దివ్యాంగులు, వృద్ధుల కొరకు జివిఎంసి ప్రధాన కార్యాలయం లో ప్రత్యేక ఏ ర్పాట్లు చేశామని, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మధ్య మధ్యలో దివ్యాంగులు, వృద్ధు లు వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని వెనువెంటనే పరిష్కరించే విధంగా చూస్తున్నా మని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రజలకు కూర్చునేందుకు కుర్చీ లు, తాగునీరు, టీ వంటి సదుపాయాలు ఏర్పా టు చేశామని తెలిపారు. ఇకపై ప్రజా సమస్యల కొరకు వినతులను ప్రతి సోమవారమే కాకుండా ప్రతిరోజు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా స్వీక రించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రతిరోజు సాయంత్రం 5.00 గంటల నుండి 6 గంటల వరకు కమిషనర్ ప్రజల నుండి వినతు లను స్వీకరిస్తారని, కమిషనర్ అందుబాటులో లేని సమయంలో జీ.వీ.ఎం.సీ అదనపు కమి షనర్ (జనరల్) స్వీకరిస్తారని, ప్రజల నుండి స్వీకరించిన వినతుల వివరాలను ప్రత్యేక కౌంట ర్ ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. కాబట్టి ప్రజలు ప్రజా సమస్యలను పరిష్కరించుకునేం దుకు కార్యక్రమాన్ని సద్వినియోగపరుచు కో వాలని ప్రజలకు తెలిపారు.





## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదం




తహసిల్దార్ శ్రీనివాస రావు

**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 16:** భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని , సమస్యల పరిష్కారానికి ఎంతగానో దాహోదడతాయని తహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావుఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల కార్యక్రమం లో భాగంగా సోమవారం సూరంపాలెం పంచాయతీలో ని దోనెల పల్లి,వేమనపల్లి, రాజుపేట లొద్ది సూరంపాలెం గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల గ్రామసభకు సర్పంచ్ బి శివ దొర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ భూ సమస్యలను అర్జీల రూపంలో అధికారులకు నివేదించుకుని అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా భూసమస్యల మీద వచ్చిన అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈ రెవెన్యు సదస్సుకు డిప్యూటీ తహసిల్దార్ రాంబాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, కమ్యూనిటీ సర్వేయర్ పి గిరిబాబు దొర,పోలీస్,ఫారెస్ట్అధికారులు, వీఆర్వోలు ఇతరులు పాల్గొన్నారు.

## సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించాలి

- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,
- ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,
- సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించి
- సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, సమస్యలను వివరించి, చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిం చిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,







**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 16 :**విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్ర మాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ డిసెంబరు 16, సోమవారం నాడు నిర్వహిం చారు.జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ గారు ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలోచర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 38 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యా దుల్లో భూతగాదాలకు సంబంధించినవి 14, కుటుంబ కలహాలకు సంబంధించినవి 4, మోసా లకు పాల్పడినట్లుగా 8, ఇతర అంశాలకు సంబంధించినవి 12 ఫిర్యాదులు ఉన్నాయన్నా రు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాల ను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమై నట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేం దుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్బీ సి.ఐ.లు ఎ.వి.లీలా రావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి,డిసిఆర్బి సిఐ శంకరరావు, ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి 20సం.ల కఠిన కారాగారం

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 16 :** విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషన్లో 2020 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు విశాఖపట్టణం జిల్లా పద్మనాభం మండలం పొట్నూరు గ్రామానికి చెందిన ఐతి అప్పల నాయుడు (28సం.లు)కు పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి శ్రీమతి కే.నాగమణి గారు 20సం.ల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 4,000/-లు జరిమానా విధిస్తూ డిశంబరు 16న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ డిశంబరు 16న తెలిపారు.వివరాల్లోకి వెళ్ళితే.. విజయనగరం జిల్లా మెంటాడ మండలానికి చెందిన ఒక బాలిక విజయనగరం పట్టణంలో ఒక ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న సమయంలో విశాఖపట్టణం జిల్లా పద్మనాభ మండలం, పొట్నూరు గ్రామానికి చెందిన నిందితుడు ఐతి అప్పనాయుడు (28 సం.ఎలు) అనే ఆటో డ్రైవర్తో పరిచయం ఏర్పడినట్లు, నిందితుడు బాలికను పెళ్ళి చేసుకుంటానని నమ్మించి తన ఆటోలో వేరువేరు ప్రాంతాలకు తీసుకువెళ్ళి పలుమార్లు శారీరకంగా అనుభ వించినట్లు విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా, పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ కేసును అప్పటి విజయనగరం డిఎస్పీ పి.వీరాంజనేయ రెడ్డి దర్యాప్తు చేసి, నిందితుడిని అరెస్టు చేసి,కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో ప్రాసిక్యూ షను పూర్తి అయ్యే విధంగా విజయనగరం 1వ పట్టణ సిఐ ఎస్.శ్రీనివాస్ చర్యలు చేపట్టగా, నిందితుడు ఐతి అప్పల నాయుడు (28సం. లు) మైనరు బాలికపై అత్యాచారంకు పాల్పడి నట్లుగా నేరం రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 20సం.లు కఠిన కారాగారం, రూ.4,000/- ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున మాజీ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మావూరి శంకరరావు వాదనలు వినిపించగా, విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ ఎన్.శ్రీనివాస్ పర్యవేక్షణలో కోర్టు కానిస్టేబుల్ ఎల్.త్రిమూర్తుల, సి.ఎం.ఎస్. హెడ్ కానిస్టేబులు సిహెచ్. రామకృష్ణ సాక్షులను కోర్టులో హాజరు పర్చారన్నారు.పోక్సో కేసులో త్వరితగతిన నిందితుడికి శిక్ష పడే విధంగా వ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికా రులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినం దించారు.

# భగవద్గీత పఠనంతో జీవితానికి సార్థకత



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 16 :** ప్రపంచానికి మహోపదేశం అందించిన భగవద్గీతను పఠిస్తే జీవితానికి సార్థకత చేకూరుతుందని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు పేర్కొన్నారు. హరి శంకరాచార్య వేద శాస్త్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని స్థానిక తాళ్లూరు వారి సత్రంలో భగవద్గీతలోని పదకొండవ అధ్యాయంపై సోమవారం భగవద్గీత శ్లోక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజా సూరిబాబు రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భగవద్గీతను పఠించి అందులోని సారాన్ని అర్థం చేసుకొని అందుకు అనుగుణంగా నడుచుకుంటే సత్కార్యాలు చేకూరుతాయన్నారు. ఆపదలో కాకుండా అన్ని వేళల ఆధ్యాత్మిక భావాలతో నడుచుకుంటూ ఆలయాల సందర్శన చేపట్టాలన్నారు. సేవాభావాలతో వ్యవహరిస్తూ ఇతరుల కష్టసుఖాల్లో బాధ్యతాయుతమైన భాగస్వామ్యాన్ని అందించాలన్నారు. అధునిక విధానాలు, పాశ్చాత్యధోరణితో అంతరిస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలకు పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా ముందుకు సాగాలన్నారు. భగవద్గీత ప్రతీ ఒక్కరూ పఠించదగిన ముఖ్య గ్రంథమని విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని ఆయన సూచించారు. సుమారు 100 మంది బాల, బాలికలు పాల్గొన్న ఈ పోటీలు జూనియర్స్, సబ్ జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ముఖ్య అతిథి రాజా సూరిబాబు రాజును హరి శంకరాచార్య వేద శాస్త్ర ట్రస్ట్ తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హరి శంకరాచార్య వేద శాస్త్ర ట్రస్ట్ అధ్యక్షుడు చిట్టెం హరిగోపాల శర్మ, డాక్టర్ జోశ్యుల కృష్ణబాబు, పాల శంకరం, డి.వి. శాస్త్రి, ఆచారి మాస్టర్, తాడికొండ గాయత్రి, రాయప్రోలు మరిడి కామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ లో మూడు ఆర్జీలు



**పెన్ పవర్ రంగంపేట డిసెంబర్ 16** స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పి జి ఆర్ ఎస్ లో మూడు వినతలు వచ్చాయని రంగంపేట తాసిల్దార్ అనసూయ ఓ ప్రకటనలో తెలిపారు

కొమిరిశెట్టి సత్తి బాబు రంగంపేట గ్రామంలో సర్వే నెంబర్ 574/3 %దీ% లో వారికి గల వ్యవసాయ భూమి కి సర్వే చేసి హద్దులు నిర్ణయించవలసినదిగా బత్తిన నాగేశ్వర రావు అనువారు వారి తండ్రి బత్తిన గోపాల స్వామి అనువారికి రీ సర్వే లో ఈలకొలను గ్రామంలో సర్వే నెంబర్ 214 వగైరాలలో సర్వే నెంబర్ లు తప్పు గా నమోదు చేసినారాని సరిచేయవలసినది గా కోరారు

ముకుందవరం గ్రామ కాపురస్థుడు సుక్కి రెడ్డి వి . వి సత్యసాయి ప్రసాద్ అనే వ్యక్తి రంగంపేట గ్రామ రెవెన్యూ సహాయకుడైన బత్తిన తాతారావు యొక్క నియామక ఉత్తర్వులు మరియు ఇతర సమాచారం కొరియున్నారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

# రిలే నిరాహార దీక్ష ప్రారంభం





**వై రామవరం,పెన్ పవర్, డిసెంబర్ 16 :** అసంపూర్తి రహదారుల నిర్మాణం పై మండల కేంద్రంలో ఆదివాసీల చైతన్య వేదిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోసోమవారం నుండి రిలే నిరహార దీక్షలు ప్రారంభించారు. రిలే నిరాహార దీక్ష ప్రారంభానికి ముందు మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అయినా గిరిజన గ్రామాలకు పూర్తిస్థాయిలో నేటికీ రహదారి సౌకర్యాలు ఏర్పడలేదని ఆదివాసీల చైతన్య వేదిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వెదుళ్ళ లచ్చిరెడ్డి ఆరోపించారు. ప్రభుత్వాలు మారినా, నాయకులు మారిన గిరిజనుల జీవితాలలో మార్పు రావడంలేదని అన్నారు. నేటికీ నాణ్యమైన విద్య, వైద్యం,నివాసం, అభివృద్ధి గిరిజనులకు అందని ద్రాక్షగా మిగిలాయని ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాలు గడుస్తున్న వైరామవరం నుండి గుర్తేడు రహదారి కాగితాలకే పరిమితమైందని అన్నారు. రహదారుల నిర్మాణాలలో అటవీశాఖ అభ్యంతరాలపై మండిపడ్డారు. గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారులు వచ్చి రహదారి నిర్మాణం పై స్పష్టమైన హామీ ఇచ్చే వరకు రిలే నిరాహార దీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ఆదివాసీలుహాజరైనారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు 213 విజ్ఞప్తులు





**అర్జీలు వచ్చిన 24 గంటలలోపు ఓపెన్ చేసి అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలి.**

**పెండింగ్ అర్జీలు మరియు పునరావృతం అయిన అర్జీదారులతో అధికారులు స్వయంగా మాట్లాడాలి.**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, డిసెంబర్ 16 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాకుండా సంతృప్తి కరమైన నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.జిల్లా కలెక్టర్ తో పాటు.జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, ఆర్డీవో శ్రీలేఖ, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను తెలుసుకుంటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్య లు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించా రు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీ దారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరా లు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కు అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.అధికారులతో సమీక్ష సమావేశం,ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాక లెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యం త ప్రాధాన్యత నిస్తుందన్నారు.అధికారులు అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఖచ్చితమై న సమాచారాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు అర్జీని స్వయంగా ఆడిట్ చేసి శాశ్వత పరిష్కా రం చూపాలన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ఉన్నామనే విషయం అధికారులు అర్థం చేసు కుని, అదే స్ఫూర్తిని క్రింది స్థాయి సిబ్బందిలో నింపి త్వరిత గతిన, ఖచ్చితమైన సమాచా రాన్ని అర్జీ దారులకు అందించి, అర్జీని ముగిం చాలన్నారు. అదే విధంగా 10 రోజుల్లోగా అర్జీల ను పరిష్కారించాలన్నారు. పెండింగ్ వినతులు, పునరావృతం అయిన అర్జీలు, గ్రీవెన్స్ రిజిస్ట్రే షన్ తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 213 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 59 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 16, జీవీఎంసీ సంబంధించి 64 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 74 వినతులు వచ్చాయి.

వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు

# మన్యంలో తగ్గుతున్న ఉష్ణోగ్రతలు... పెరుగుతున్న పర్యాటకులు :-





- లంబశింగి 5డిగ్రీల
- చింతపల్లిలో 7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు:-

**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 16:-**

అల్లూరి ఏజెన్సీలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో చలిపంజా విసురుతుంది. దాంతోపాటు పర్యాటకులసందడిపెరిగింది.గడిచినరెండురోజులనుంచిమన్యంలోకనిష్ట ఉష్ణోగ్రతలునమోదవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకు తీవ్రస్థాయిలోపడిపోతున్నయి. దీంతో మన్యంవాసులుచలికిగజగజ వణుకుతున్నారు.ఉదయం 11 గంటలైనాసూర్యుడు జాడ లేకపోవడంతోచలిమంటలతోనే సరిపెట్టుకుంటున్నారు. మన్య ప్రాంతంలో దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో గిరిజన గూడేలలో పొగ మంచు అధికంగా కురుస్తుంది. ఉదయం 11 గంటల వరకు పొగ మంచు వీడకపోవడంతో భారీ వాహనాలు లైట్లు వేసుకుంటూ ప్రయాణం చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. పొగ మంచు అందాలను, శీతల వాతావరణాన్ని ఆస్వాదించేందుకు వివిధ ప్రాంతాల నుంచి చింతపల్లి మండలంలోని తాజంగి, లంబసింగి పర్యాటక ప్రాంతాలతో పాటు చింతపల్లిని పర్యాటక ప్రియులు అధికంగా సందర్శిస్తున్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు చలి తీవ్రతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వృద్ధులు, విద్యార్థులు, చిన్నారులు ఉన్ని దుస్తులు ధరిస్తున్నారు.

పర్యాటకులు ఇక్కడ కొన్ని సౌకర్యాలు ఉంటే బాగుంటదని వాష్రూమ్స్ లేవు రోడ్డు ప్రమాదకరంతో కూడిందని చాలా డేంజర్ గా ఉందని తొందరగా రోడ్డు వేస్తే బాగుంటుందని పర్యాటకులు అంటున్నారు

అమలాపురం విజయవాడ ఖమ్మం ఒరిస్సా కాకినాడ పర్యాటకులు, పోటు ఎత్తిన పర్యాటకులు సందడి

చింతపల్లి మండల కేంద్రంలో ఉన్ని దుస్తులకు గిరాకు పెరిగింది.



రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశం ఉందని శాస్త్రజ్ఞులు తెలిపారు.

# రెవెన్యూ చుట్టూ జనం ప్రదక్షిణలు

**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్:16:**సీతానగరం మండలంలోని రఘదేవపురం గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం నాడు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు, ఈ సదస్సులో 9 అర్జీలు స్వీకరించారు,

భూ విలువ ఊహించని రీతిలో పెరిగింది. అది ఉండే ప్రాంతాన్ని బట్టి దాని విలువ పెరుగుతూ వస్తోంది. మారుమూల గిరిజన ప్రాంతాల్లోనూ భూమికి గిరాకీ పెరిగింది. పదేళ్ల క్రితం ప్రతి ఒక్కరూ డబ్బును వివిధ రూపాల్లో దాచుకునే ప్రయత్నం చేసేవారు. కానీ ఇప్పుడు డబ్బున్న ప్రతి ఒక్కరూ భూమి పైనే పెట్టుబడి పెడుతున్నారు. భూమి ఒక లాభదాయకమైన వ్యాపార వస్తువుగా మారడంతో సమస్యలు కూడా అదే తరహాలో పెరుగుతూ వచ్చాయి. పట్టణాలు, నగరాలు, గ్రామాల్లోనూ భూ సమస్యలు ఇంతింతై అన్నట్టుగా పెరిగాయి. సమస్యలు పెరుగుతూ వస్తున్న రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు. భూమికి, రెవెన్యూ శాఖకు మధ్య సంబంధం విడదీయరానిది. భూమికి డిమాండ్ పెరిగిన నేపథ్యంలో వివాదాలు పెరగడం, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోకపోవడంతో అవి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలాయనడంలో అతిశయోక్తి లేదు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విధానాలు మారడంతో భూమికి సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఫలితంగా భూ సమస్యలు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నాయి. భూముల్లో ఉన్న రకరకాలపై ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం, రెవెన్యూ అధికారులు, సిబ్బందికీ పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడంతో సమస్యలు సమస్యలు గానే మిగులుతున్నాయి. ఫలితంగా రెవెన్యూ అధికారుల చుట్టూ జనం తిరగాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. వారం వారం జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ సెల్ లోనూ భూసమస్యలే అధికంగా దరఖాస్తుల రూపంలో అందుతున్నాయి. సమస్యలు పెరుగుతు న్నంత వేగంగా పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం, తగినంత సిబ్బంది లేకపోవడం, రెవెన్యూ రికార్డులు కూడా అందుబాటులో లేకపోవడంతో సంతృప్తి కరమైన స్థాయిలో రెవెన్యూ సేవలు అందడం లేదనేది జగమెరిగిన సత్యం.సమగ్ర సర్వేతో పెరిగిన సమస్యలుగత వైసిపి ప్రభుత్వం హయాంలో భూసమగ్ర సర్వే పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యల్ని పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినా ఫలితం మాత్రం కనిపించలేదు. సమగ్ర సర్వే ప్రక్రియను కింద స్థాయిలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది సక్రమంగా అమలు చేయకపోవడంతో ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు తెచ్చిపెట్టింది. అప్పటి వరకు ఉన్న సమస్యలు మరింత పెరిగాయి. కొత్త సమస్యలు పుట్టుకొచ్చాయి. సమగ్ర సర్వే పేరుతో కింద స్థాయి సిబ్బందిపై ఒత్తిడి పెంచి తక్కువ వ్యవధిలో ఎక్కువ గ్రామాల రీసర్వే పూర్తి చేయాలనే లక్ష్యాలను నిర్ధేశించడంతో అప్పటి ప్రభుత్వం ఆశించిన ఫలితాలు రాలేదు. ప్రజల సమస్యలు కూడా రెట్టింపయ్యాయి. ఒకరి భూమి ఇంకొకరి పేరిట ఆన్ లైన్‌లో నమోదు కావడం, ఒత్తిడి కారణంగా సిబ్బంది ఆఫీస్ ల్లో కూర్చొని సర్వే చేసినట్లు తప్పుడు లెక్కలు చూపించడంతో భూ సమస్యలు పెరిగాయి.సదస్సులతో సమస్యలు సమసిపోతాయా?2014 నుంచి 2019 వరకు టిడిపి ప్రభుత్వం హయాంలోనూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూసమస్యలపై అర్జీలు తీసుకోవడమే ధ్యేయంగా గతంలో సదస్సులు జరిగాయి. కానీ ఆ సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలు మాత్రం ఆశాజనకంగా లేవు. ప్రచార ఆర్భాటం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహించారన్న ప్రచారం అప్పట్లో జరిగింది. ఇప్పుడు కూటమి

ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు దాటింది. గత ప్రభుత్వం హయాంలో జరిగిన తప్పిదాలు సరిదిద్దడం, తలెత్తిన సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో

అంటే వైసిపి ప్రభుత్వం హయాంలో జరిగిన సమగ్ర సర్వే లోపాల వల్లనే భూ సమస్యలు పెరిగాయనే విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సుల నిర్వహణకు శ్రీకారం చుడుతున్నట్టు కనిపిస్తోంది. కేవలం ప్రచారార్భాటం కోసమే కాకుండా తాము ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పెళ్లి కానుక అందజేత





**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 16:** స్థానిక రావులమ్మనగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పెళ్ళికానుకను కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అందజేశారు. నియోజకవర్గంలో నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి కానుక 20 వేల రూపాయలు పెళ్లి కుమార్తె తల్లిదండ్రులకు ఆసరాగా అందిస్తామని జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. పేద కుటుంబాలలో ఆడబిడ్డల వివాహ సమయంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆర్థికంగా ఆదుకుంటుందని నవీన్ తెలిపారు. ప్రతి పేద ఇంటి ఆడబిడ్డ తమ కుటుంబ సభ్యురాలిగా భావించి నేను ఇచ్చిన హామీ మేరకు ఫౌండేషన్ ద్వారా పెళ్ళికానుక అందజేస్తున్నామన్నారు. పేద ఇంటి ఆడబిడ్డ పెళ్ళికి 9 రోజుల ముందు ఫౌండేషన్ కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకుని తెలియజేస్తే సహాయాన్ని అందిస్తామని ఫౌండేషన్ కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, సూరిశెట్టి వెంకట శివ, బీశెట్టి సూరిబాబు, ముల్లేటి గంగారావు, సూరిశెట్టి శ్రీను, పెదకం శెట్టి మల్లారావు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కమిటీ సభ్యులు గద్దె మారుతి తదితరులు పాల్గొన్నారు.

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం




**తాళ్ళపూడి, పెన్ పవర్, డిసెంబర్ 16:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 28వ తేదీన స్థానిక శ్రీ సొలస సత్యనారాయణ దమయంతి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది సంస్థ అధ్యక్షుడు అంకెం సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిను సంస్థ చైర్మన్ సింహాద్రి జనార్ధనరావు, డైరెక్టర్ గోకవరపు బాబులు చేతుల మీదుగా మానవత టీమ్ సభ్యులు పాల్గొని ఆవిష్కరించారు. రాజానగరం జి.ఎస్.ఎల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో 30 మంది ప్రముఖ వైద్యులచే ఉచితముగా టెస్టులు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితముగా మందుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని తాళ్ళపూడి పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సింహాద్రి జనార్ధనరావు, గోకవరపు బాబులు మాట్లాడుతూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, స్త్రీలకు గర్భాశయ, రొమ్ము పరీక్ష, స్త్రీ, పురుషులకు ఉదర పరీక్షలు, ఊపిరితిత్తుల ఎక్స్ రే, గుండె పరీక్షలు, చర్మ వ్యాధులు, కిడ్నీ వ్యాధులు, మూత్రకోశ వ్యాధులు, చెవి, ముక్కు, గొంతు, కంటి, నరాలు, ఎముకలు, కీళ్లు, దంత పరీక్షలను ఉచితముగా నిర్వహిస్తున్నారని, ఇంతటి పెద్ద వైద్య శిబిరం నిర్వహించడం ఇదే మొదటిసారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సనపల రాజశేఖర్, అప్పన వీర హనుమంతరావు, పెమ్మాడి దుర్గాప్రసాద్, మాదవరపు రామచంద్రం, తుంపూడి నాగభూషణగుప్తా, గంధం మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు





**వై రామవరం,పెన్ పవర్, డిసెంబర్ 16:** రైతులు తమ భూముల యొక్క సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని మండల తహసిల్దార్ పి.వేణుగోపాల్ అన్నారు.

నిర్ణయించిన షెడ్యూల్డ్ ప్రకారం మండలంలోని దాలిపాడు పంచాయతీ లో తునికెలపాడు, దాలిపాడు గ్రామాలలో సోమవారం నిర్వహించారు. మండల తహసిల్దార్ పి. వేణుగోపాల్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఉమ్మడి భూములు పంపకాలు, పేర్లు మార్పులు, ఒకరి భూమి వేరొకరి పేరును ఉండడం వంటి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఉదయం తునికెలపాడు గ్రామంలోనూ, మధ్యాహ్నం దాలిపాడు సచివాలయంలోనూ నిర్వహించిన రెవెన్యూ గ్రామ సదస్సులకు 150 మంది రైతులు వరకు హాజరయ్యారని తెలిపారు. భూ సమస్యలకు సంబంధించి 34 దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్.శాంతా కుమారి, సీనియర్ అసిస్టెంట్ గుడ్ల వెంకట శ్రీనివాసులు, కంప్యూటర్ ఆపరేటర్ కేశవ, వీఆర్వోలు కే.మంగ , పి గోపాల్,వీఆర్ఏ, రైతులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు యువత దూరంగాలిఉండాలి



- అడ్డతీగల సీఐ బి .నరసింహమూర్తి

**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 16:** గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల కు యువత దూరంగా ఉండాలని అడ్డతీగల సీఐ బి నరసింహమూర్తి యువతకు సూచించారు. సోమవారం రాత్రి మండలంలోని బయనపల్లిలో గంగవరం ఎస్సై డిభూషణం ఆధ్వర్యంలో యువతకు పరివర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి రవాణా సాగు మాదకద్రవ్యాల వినియోగం వాటి అంశాలపై యువతకు అవగాహన కల్పించారు . అలాగే సైబర్ క్రైమ్ పై కూడా యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ తీగల ఏర్పాటు వంటివి చట్టరీత్యా నేరమని అలాంటి వారిని కేసులు పెట్టి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదం తగ్గుతుందన్నారు. వాహనాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించుకోవాలన్నారు ఆన్లైన్ లోన్ యాప్ల జోలికి వెళ్ళవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాంబాబు తదితరులు ఉన్నారు.

# పెంచిన కరెంట్ చార్జీలను కూటమి ప్రభుత్వం వెంటనే తగ్గించాలి




**కాట్రేనికోన, పెన్ పవర్, డిసెంబర్ 16:** కాట్రేనికోన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయితాబత్తుల పండుబాబు ఆధ్వర్యంలో " పెంచిన కరెంటు చార్జీలను కూటమి ప్రభుత్వం వెంటనే తగ్గించాలి" అని కాట్రేనికోన గేట్ సెంటర్ నుండి నినాదాలు చేసుకుంటూ తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి రెవిన్యూ ఇన్స్పెక్టర్ గిడ్డి సత్యవతికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పాలేపు ధర్మారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కూటమి ప్రభుత్వాలు పేద ప్రజలను మోసం చేసి కరెంటు చార్జీలు పెంచారని అలాగే ట్రూ ఆఫ్ చార్జీలు కింద అధిక భారం ప్రజల పై మోపారని, పేద ప్రజల నడ్డి విరిచి ప్రజలను మోసం చేస్తున్నారని ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ ప్రభుత్వానికి ప్రజల త్వరలోనే బుద్ధి చెప్తారని పాలెపు ధర్మారావు అన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఉంటే పేదల పక్షాన ఉండేటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గత 15 సంవత్సరాల నుండి వైసిపి ప్రభుత్వం మరియు కూటమి ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారని పాలేపు ధర్మారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుస్తంభం సోనీ, పాలేపు ధర్మరాజు,పాలెపు శ్రీనురాజు,అంగాని నాగరాజు, మల్లాడి శ్రీను, మల్లాడి గోపి, నవుడూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అర్జీదారులు సంతృప్తి చెందేలా అధికారులు పరిష్కరించాలి




పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి

**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 16 :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా పరిష్కరించాలని పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కార మార్గాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రతీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం నిర్వ హిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి గడువు లోపు పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. గడువు దాటిన అర్జీలు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అర్జీలు ఒకే అంశంపై పదేపదే పునరావృతం కాకుండా కూడా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో కె.వి.మాధవరావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.





- భారీ బందోబస్తు ఏర్పాటుచేసిన
- డీఎస్పీ సాయి ప్రశాంత్.

**దేవీపట్నం,పెన్ పవర్,డిసెంబర్16:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్ట్ పరిశీలన, పర్యటన నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. దేవీపట్నం మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోచమ్మ తల్లి ఆలయం వద్ద నుంచి సీతానగరం మండలం వరకు పటిష్టమైన పోలీస్ నిఘా ఏర్పాటు చేశారు. రంపచోడవరం డిఎస్పీ సాయి ప్రశాంత్, సీఐ రవికుమార్, దేవీపట్నం ఎస్సై షరీఫ్ ఆధ్వర్యంలో అన్నిచోట్ల పోలీసు బలగాలు మోహరించాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన పూర్తి అయ్యేవరకు ఎటువంటి వాహనాలను ఈ ప్రాంతాల వైపు అనుమతించలేదు. పోలవరం ప్రాజెక్ట్ సమీపంలోనూ భారీగా పోలీసు బలగాలు మోహరించాయి. పాపికొండల విహారయాత్రకి వెళ్లే పర్యాటక బోట్లను అధికారులు తనిఖీ చేశారు. గోదావరి నదిలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. గండి పోచమ్మ ఆలయం చుట్టుప్రక్కల ప్రాంతాలన్నీ పోలీసుల ఆధీనంలోకి వెళ్లిపోయాయి. ముఖ్యమంత్రి పర్యటన పూర్తి అయ్యేవరకు గండి పోచమ్మ తల్లి ఆలయం నుండి సీతానగరం, అటు వైపు నుండి వచ్చే వాహనాలు నిలిపివేశారు. పర్యటన అనంతరం వాహనాలు యధావిధిగా ప్రయాణించాయి.

# రేపు మరిడమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 16 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ అమ్మవారి హుండీల ఆదాయాన్ని ఈనెల 18వ తేదీన లెక్కించనున్నట్లు దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ, రెవెన్యూ, పోలీస్ అధికారుల సమక్షంలో ఈ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.



# చేతిరాత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 16:** పిఠాపురం పట్టణం ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ ప్రభుత్వ పాఠశాలలో బ్రోస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం చేతిరాత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, జనసేన పిఠాపురం ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, కుడా చైర్మన్ తుమ్మల బాబుతో కలిసి జనసేన జగ్గంపేట ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలో నుంచి చేతిరాత అందంగా రాస్తే వారి జీవితం కూడా అందమైన అక్షరాల వలె అత్యంత అద్భుతంగా ఉంటుందన్నారు. విద్యార్థులు తలరాత మారాలంటే వాళ్ళ చేతిరాత మారాలని రమేష్ పేర్కొన్నారు.

# జమిలీపై వైసీపీ ఆశలు

**విజయవాడ, డిసెంబర్ 16, పెన్ పవర్:** జమిలి జపంతో దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని ప్రతిపక్షాలు అలర్ట్ అవుతున్నాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయం ఒక్కసారిగా మారిపోయింది. తెలంగాణ పరిస్థితి ఎలా ఉన్నా.. ఏపీలో మాత్రం రాజకీయం రసవత్తరంగా మారే అవకాశం ఉంది. జమిలి ఎన్నికలపై వైసీపీ గంపెడు ఆశలు పెట్టుకుంది. ఏకంగా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలంటూ పిలుపునిచ్చారు ఆపార్టీ అధినేత జగన్. ఒకవేళ జమిలి ఎన్నికలు వస్తే.. ఎవరికి నష్టం, ఎవరికి లాభం అనే చర్చ ఇప్పుడు రాజకీయవర్గాల్లో జోరుగా సాగుతోంది.కేంద్రంలో ఎన్డీఏ సర్కార్ జమిలీ ఎన్నికలపై ఎంతో పట్టుదలగా ఉంది. ఒకే దేశం.. ఒకే ఎన్నికకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లులను ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది. అంటే జమిలి ఎన్నికలు ఖాయం అనుకోవచ్చు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఏపీలో వైసీపీ 11 సీట్లకే పరిమితమై ప్రతిపక్షహోదా కూడా దక్కించుకోలేదు. కానీ ఇప్పుడు వైసీపీకి జమిలి రూపంలో ఆశలు మొగ్గలుతొడుగుతున్నాయి. జమిలి ఎన్నికలు వస్తే సత్తా చాటాలని వైసీపీ అప్పుడే కసరత్తులు మొదలుపెట్టిందట.జమిలి ఎన్నికలు 2027లో వస్తాయనే నమ్మకంతో రాజకీయ కార్యకలాపాలను మరింత స్పీడుగా నిర్వహించాలని వైసీపీ భావిస్తోంది. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో కూడా జగన్ జమిలి ఎన్నికల ప్రస్తావన తెచ్చారు. అది మన చేతుల్లో లేదు కానీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రెడీ కావాలని పిలుపునిచ్చినట్లు తెలుస్తోంది. అంటే జమిలీ ఎన్నికలపై వైసీపీ మంచి ఆశలు పెట్టుకుంటోందని జోరుగా ప్రచారం జరుగుతోంది.కానీ ముందే జమిలీ ఎన్నికలు వస్తాయన్నదానిపై ఎలాంటి క్లారిటీ లేదు. ఎందుకంటే కేంద్రం తమ పదవీ కాలాన్ని తగ్గించుకుని ఎన్నికలకు వెళ్లే సాహసం చేస్తుందని ఎవరూ అనుకోవడం లేదు. ఒకే సారి జమిలీ ఎన్నికలు పెట్టడం కష్టం అయితే.. వచ్చే సారి పాక్షిక జమిలీ.. ఆ తర్వాత పూర్తి స్థాయి జమిలి పెడతారు ఎలా చూసినా.. కేంద్రం తన పదవి కాలాన్ని మాత్రం తగ్గించుకుంటుందని ఎవరూ అనుకోవడం లేదు.జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే ఓ తేదీ అనుకుని ఆ తేదీ కన్నా ముందు పదవీ కాలం ముగిసిపోయే రాష్ట్రాల పదవీ కాలం పెంచాలి. లేదంటే రాష్ట్రపతి పాలన విధించాలి. మరోవైపు పదవీ కాలం అయిపోయే వారి పదవీ కాలం తగ్గించాలి.




ఇందు కోసం రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుంది. ఏ తేదీ అనుకుంటారంటే.. సహజంగా.. పార్లమెంట్ ఎన్నికలు జరిగే తేదీనే అనుకుంటారు. పార్లమెంట్ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికలు జరుగుతాయి. కాస్త ముందుగా ఐదు రాష్ట్రాలు. ఆ తర్వాత మరో ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరుగుతాయి. అలా అన్నింటినీ కలిపితే సగం కంటే ఎక్కువ రాష్ట్రాలు కలసి వస్తాయి. అంటే.. కేంద్రం పదవీ కాలం తగ్గించకోవాల్సిన అవసరం ఉండదు.జమిలీ ఎన్నికలు ఖాయమే అయినా ముందస్తుగా వస్తాయన్నది మాత్రం వైసీపీ ఊహేనని ఏపీ కూటమి అంటోంది. పార్టీ క్యాడర్ ఇనాక్టివ్ కాకుండా ఉండేందుకు జగన్ తో పాటు వైసీపీ నేతలు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని అంటున్నారు. పార్టీని కాపాడుకునేందుకు నేతల్లో జమిలి ఆశలను పెంచుతుందని కొట్టిపారిస్తున్నారు.

ఇదిలా ఉండగా జమిలీ ఎన్నికలపై సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. జమిలి ఎన్నికలు అమల్లోకి వచ్చినా.. అమలు జరిగేది 2029 సంవత్సరంలోనే అన్నారు. జమిలిపై అవగాహన లేని వైసీపీ పబ్బం గడుపుకోవటానికి ఏదిపడితే అది మాట్లాడుతోందని విమర్శించారు.నిజానికి ఏపీ ప్రజలు మొన్ననే తీర్పు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలే అయ్యింది. ఇంతలోనే ఎన్నికలు వచ్చేయాలని వైసీపీకి ఇంత ఉబలాటమెందుకనే వాదన రాజకీయ వర్గాల్లో పడుతుండటం సరైన అభిప్రాయమేనా అని ప్రశ్నిస్తున్నారు విశ్లేషకులు.

# సానా సతీష్ ఎంపికపై తగ్గని అసంతృప్తి

**కాకినాడ, డిసెంబర్ 16, పెన్ పవర్:**
రాష్ట్రంలోని ఎక్కడ చూసినా సానా సతీష్ పేరే వినబడుతోంది. టీడీపీలోనూ, రాష్ట్రంలోనూ ఈయనెవరనే చర్చోపచర్చలు జరిగిపోతున్నాయి. కీలకమైన రాజ్యసభకు టీడీపీ ఈయనను పంపడమే అందుకు కారణం.

టీడీపీలో రాజ్యసభకు ఎవరిని ఎంపిక చేయాలనేదానిపై చంద్రబాబు చాలా ఆలోచన చేస్తారు. పార్టీకి సేవలందించిన వారిని ఎంపిక చేస్తారు. సీనియర్లను రాజ్యసభకు పంపుతారనే ముద్ర చంద్రబాబుపై ఉంది. కానీ ఇప్పుడు సానా సతీష్‌ను రాజ్యసభకు పంపడంపై వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. టీడీపీలో ఆయనేమీ పేరు మోసిన నేత కాదు. టీడీపీలో చాలా మందికి ఆయనెవరో తెలియదు. కానీ రాజ్యసభ ఎంపీ పదవీ కట్టబెట్టడంతో ఇప్పుడు టీడీపీలో రచ్చ మొదలైంది.

1. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం తమ్మవరం గ్రామానికి చెందిన సానా సతీష్ బాబు.. 1972 ఆగస్టు 19న జన్మించారు. ఆయన తల్లిదండ్రులు సానా సుబ్బారావు, సత్యప్రభ, ఆయన భార్య నాగజ్యోతి, ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. సానా సతీష్ పాలిటెక్నిక్ డిప్లొమా చేశారు. సతీష్ చదువుకుంటున్న రోజుల్లో అండర్-15 కాకినాడ క్రికెట్ టీంకు ప్రాతినిధ్యం వహించారు.

2. తండ్రి సుబ్బారావు విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌గా పని చేసేవారు. ఆయన మరణించడంతో 1994 కారుణ్య నియామకాల్లో విద్యుత్ శాఖలో ఉద్యోగిగా చేరారు. ఆ తరువాత ఇంజనీరింగ్ పూర్తి చేసి అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) అయ్యారు. అందులో ఏవో అవకతవకలు చేయడంతో ఆయన సస్పెండ్ కూడా అయ్యారని తెలిసింది. కొన్ని రోజులకు మళ్లీ ఉద్యోగంలో చేశారు. ఏఈగా పని చేస్తూ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఉన్నాడు. పదేళ్ల పాటు తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా వ్యవహరించారు. ఆయనకు సొంత కారు కూడా లేదంటా. కాకపోతే మూడు కోట్లు విలువైన కార్లు ఆయన భార్య పేరు మీద ఉన్నయంటా. ఇది ఆయన తన అఫిడవిట్లో పెట్టారు.3. ఆ తరువాత ఉన్న వ్యక్తుల పరిచయాలతో 2005లో ఉద్యోగానికి రాజీనామా చేసి హైదరాబాద్‌కు మకం మార్చారు. అక్కడ ప్రముఖ క్రికెటర్ చాముండేశ్వరీనాథ్ వంటి ప్రముఖులతో ఏర్పడిన పరిచయాలతో.. ఆలిండియా క్రికెట్ అసోసియేషన్ మ్యూజియం కమిటీ సభ్యుడిగా వ్యవహరించాడు. మందలో ఒకడిగా కాదు. వందలో ఒకడిగా నిలవాలనేది ఆయన ఫిలాసఫీ. ఇది ఆయనే తన బయో వీడియోలో చెప్పుకున్నారు. అలాగే పరిచయాలు పెరగడంతో తన వ్యాపారాలను కూడా విస్తరించారు.

4. ఆయన రియల్ ఎస్టేట్, ఫుడ్ అండ్ బేవరేజ్, ఐటీ, పవర్ అండ్ ఎనర్జీ, సీ పోర్టు రంగాల్లోని అనేక కంపెనీల్లో భాగస్వామిగా చేరాడు. మెడాలన్, వాన్‌పిక్ సీపోర్టు, మహాకల్ప ఇన్‌ఫ్రా, మాట్రిక్స్ నేచురల్ రిసోర్స్ వంటి దాదాపు 14 కంపెనీల్లో డైరెక్టర్‌గా ఉన్నారు.

5. లంచం, మనీ లాండరింగ్ హవాలా కేసులను ఎదుర్కొంటున్నారు. తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న మీట్ వ్యాపారి మొయిన్ ఖురేషితో మనీలాండరింగ్ కేసులో సతీష్ సహా నిందితుడిగా ఉన్నారు. ఖురేషితో కలిసి అక్రమ వ్యాపారాలు కూడా చేసినట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలోనే తనపై ఉన్న మనీ లాండరింగ్ కేసుల నుంచి తప్పించుకునేందుకు ఖురేషి ద్వారా సీబీఐ అధికారులకు సతీష్ లంచం ఇచ్చినట్లు స్పష్టమైంది.

6.తనను కేసు నుంచి తప్పించేందుకు సీబీఐ అత్యున్నత అధికారిగా ఉన్న రాకేష్ అస్తానా.. మధ్యవర్తి ద్వారా రూ.5 కోట్లు లంచం అడిగారంటూ చేసిన ఆరోపణ సీబీఐని ఓ కుదుపు కుదిపేసింది. ఆ సమయంలో సీబీఐ డైరెక్టర్‌గా పని చేసిన రాకేష్ ఆస్థానా, మరో సీబీఐ అధికారి అలోక్ వర్మ మధ్య చిచ్చుపెట్టింది. ఈ వ్యవహారంలో సీబీఐ డీఎస్పీ అరెస్టు కూడా అయ్యారు. రాకేష్ ఆస్థానాకు రూ.3 కోట్లు లంచం ఇచ్చినట్లు స్పష్టం అవ్వడంతో ఆయనను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. మిగిలిన రూ.2 కోట్లు అలోక్ వర్మకు ఇచ్చినట్లు రాకేష్ ఆస్థానా పేర్కొన్నారు.

7. ఆయనపై మనీలాండరింగ్, హవాలా కేసులను ఈడీ, సీబీఐ నమోదు చేశాయి. 2019 జులై 26న ఈడీ ఆయనను అరెస్టు చేసి జైలుకు పంపింది. 14 రోజుల రిమాండ్‌కు పంపింది. తనపై ఉన్న ఆరోపణలను కొట్టివేయాలంటూ ఈ ఏడాది జులైలో సానా సతీష్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టేసింది. ఆయనను విచారించాల్సిందేనని స్పష్టం చేసింది. ఈడీ కస్టడీలో 2019 ఆగస్టు 2న సానా సతీష్ కీలక విషయాలు వెల్లడించారు. దీంతో ఆయకు ఉన్న లింకులపై రాజకీయ నేత షబ్బీర్ అలీ, నగల వ్యాపారి సుఖేష్ గుప్తా, ప్రముఖ స్కూల్ డైరెక్టర్ రమేష్, వ్యాపారవేత్త చాముండీలకు ఈడీ నోటీసులు ఇచ్చింది.

8. సానా సతీష్ మంత్రి నారా లోకేష్‌కు అత్యంత సన్నిహితుడుగా ఉన్నాడు. లోకేష్ యువగళం పాదయాత్ర ఖర్చును చాలా వరకు సానా సతీష్ చూసుకున్నారు. ఆయన ప్రస్తుతం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి పదవిలో ఉన్నారు. అయితే 2024 ఎన్నికల్లో కాకినాడ ఎంపీ టిక్కెట్టు ఆశించారు. అందుకనుగుణంగానే కాకినాడ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారీ ఫ్లెక్సీలు, పోస్టర్లు అతికించారు. కానీ ఆ సీటు జనసేనకు కేటాయించడంతో ఆయన పోటీ చేయలేకపోయారు. ఆ ఎన్నికల ముందే తొలిసారి ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. ఆయనేమీ టీడీపీలో సీనియర్ నేతఏమీ కాదు.

9. సానా సతీష్‌కు సామాజిక అంశం కలిసొచ్చింది. సానా సతీష్ కాపు సామాజిక వర్గం కాగా, ఆయన భార్య కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు. దీంతో ఆయనకు సామాజిక అంశం కూడా కలిసి రావడంతో రాజ్యసభ దక్కింది.

10. సానా సతీష్‌ను రాజ్యసభకు ఎంపిక చేయడంపై టీడీపీలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. నేతలెవ్వరూ బహిరంగంగా మాట్లాడకపోయినా.. లోలోపల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ క్యాడర్ బహిరంగంగానే వ్యతిరేకిస్తోంది. వైసీపీని ఎప్పుడూ ఈడీ, సీబీఐ కేసులంటూ వ్యతిరేకించిన, టీడీపీ ఇప్పుడు ఈడీ, సీబీఐ కేసుల్లో ఉన్న సానా సతీష్‌ను రాజ్యసభకు పంపించేంత ప్రాధాన్యత ఇవ్వడంపై టీడీపీలోనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ఖర్చు భరించాడని, అదే ఆయనను రాజ్యసభకు పంపడానికి కారణమని అంటున్నారు.

# కడపలో 15 మంది కార్పొరేటర్లు జంప్...

**కడప, డిసెంబర్ 16, పెన్ పవర్:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు గట్టి షాక్ ఇస్తున్నారు సొంత పార్టీ నేతలు. ఇప్పటికే పార్టీ ఓటమితో తీవ్ర నైరాశ్యంలో ఉన్న ఆయనకు సొంత పార్టీ నేతల నుంచి ఊహించని దెబ్బ ఎదురవుతోంది. పలువురు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు వైసీపీకి గుడ్ బై చెప్పి సైకిలెక్కుతున్నారు. ఇప్పటికే ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో పలువురు వలస బాట పట్టారు. ఇప్పుడు కడప కార్పొరేషన్లోనే 15 మంది కార్పొరేటర్లు జగన్ మోహన్ రెడ్డి గుడ్ బై చెప్పి?సైకిల్ పార్టీ ఎక్కేందుకు సిద్ధమవ్వడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.కడప కార్పొరేషన్లో 50 మంది కార్పొరేటర్లు ఉండగా.. 48 మంది వైసీపీ వాళ్లే.. ఇండిపెండెంట్ కూడా వైసీపీలో కలిసిపోయారు. ఒకరు టీడీపీ, ఒకరు ఇండిపెండెంట్ గా ఉన్నారు. అయితే 6 నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందే పలువురు కార్పొరేటర్లు టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపారు. కడప ఎమ్మెల్యేగా టీడీపీ నుంచి మాధవి గెలిచారు. తర్వాత పలువురు కార్పొరేటర్లు టీడీపీలోకి వస్తామని చెప్పినప్పటికి ఎమ్మెల్యే మాధవి, ఆమె భర్త శ్రీనివాసరెడ్డి సుముఖత వ్యక్తం చేశారు.కడప వైసీపీలో జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ద

మేయర్ సురేశ్ బాబు మధ్య మూడుముక్కల ఆట నడుస్తోంది. కడప అసెంబ్లీ స్థానంపై రవీంద్రనాథరెడ్డి ఎప్పటి నుంచో కన్నేశారు. ఇటీవలే మేయర్ సురేశ్ బాబుకు జిల్లా అధ్యక్ష పదవి తొలగించి ఆయనకు కట్టబెట్టారు. ఇప్పుడు కార్పొరేషన్లో రవీంద్రనాథరెడ్డి మేయర్ వర్గాలుగా పలువురు కార్పొరేటర్లు ముద్రపడ్డారు. మేయర్ సురేశ్ బాబు అనుచరుడిగా ముద్రపడ్డ సూర్యనారాయణ ఇప్పటికే టీడీపీలో చేరారు. ఇపుడు మేయర్, మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా అధ్యక్షుడి వర్గంగా ముద్రపడ్డ కొందరు కార్పొరేటర్లు టీడీపీ గూటిలో చేరేందుకు సిద్ధమైనట్లు సమాచారం.ముఖ్యంగా రెడ్డి కార్పొరేటర్లుగా ఉంటున్న కొందరు టీడీపీ జిల్లా అధ్యక్షుడితో టచ్లోకి వెళ్లి పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. 15 మంది కార్పొరేటర్లు సైకిల్ ఎక్కనున్నారని సమాచారం. వీరందరిని ఒకేసారి కాకుండా వారం వారం టీడీపీలో చేరే విధంగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు ప్లాన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఎంపీ అవినాశిరెడ్డి కడపలోని తన స్వగృహానికి రావాలంటూ పలువురికి ఫోన్ చేయడంతో కొందరు కార్పొరేటర్ల కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఐదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు తమను ఎవరు పట్టించుకోలేదని అవినాశ్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అంజద్ బాషా, మేయర్ సురేశ్ బాబుతో ఎంపీ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. దీంతో అక్కడి రాజకీయం రసవత్తరంగా మారింది.

# 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వారా దర్శనాలు

**తిరుమల, డిసెంబర్ 16, పెన్ పవర్:** తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తుంది. వచ్చే ఏడాది జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలను కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యమిస్తూ టీటీడీ పలు నిర్ణయాలు తీసుకుంది. భక్తులు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని టీటీడీకి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేసింది.వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయాలుదర్శన టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తారు. టోకెన్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తారు కానీ దర్శనం చేసుకునే అవకాశం ఉండదు. చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ శాఖ, ఎన్ఆర్ఐ మొదలైన విశేష దర్శనాలు ఈ పది రోజుల పాటు రద్దు.ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు పది రోజుల పాటు రద్దు.భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్యలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లు.గోవిందమాల ధరించిన భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవు. దర్శన టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తారు.భక్తులకు కేటాయించిన టైమ్ స్లాట్ ప్రకారమే క్యూలైన్ల వద్దకు చేరుకోవాలని సూచన.మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ బ్యూరోక్రాట్లు, మాజీ ఛైర్మన్ లను వైకుంఠ ఏకాదశి రోజున దర్శనాలకు అనుమతించరు. జనవరి 11 నుంచి 19వ తేదీ వరకు వీరిని దర్శనాలకు అనుమతిస్తారు.3 వేల మంది యువ శ్రీవారి సేవకులను, అవసరమైన మేరకు యువ స్కౌట్స్, గైడ్స్ ను నియమించుకుని వారి సేవలను క్యూలైన్ల నిర్వహణకు వినియోగించుకుంటారు.డిసెంబరు 28న 'డయల్ యువర్ ఈవో'టీటీడీ 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమం డిసెంబరు 28వ తేదీ ఉదయం 9 నుంచి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో జె.శ్యామలరావుకు ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

**టీటీడీ ఉద్యోగులకు నేమ్ బ్యాడ్జ్**

టీటీడీ ఉద్యోగులందరికీ త్వరలోనే నేమ్ బ్యాడ్జ్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. కొందరు ఉద్యోగులు భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తించే ఉద్యోగులపై చర్యలకు వెనుకాడబోమన్నారు. ఈ నేమ్ బ్యాడ్జ్ ద్వారా భక్తుల పట్ల అమర్యాదగా వ్యవహరించిన వారిని గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. శ్రీనివాసుని దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల పట్ల బాధ్యతాయుతంగా, అంకితభావంతో టీటీడీ ఉద్యోగులు ప్రవర్తించేందుకు ఈ బ్యాడ్జ్ విధానం ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నామన్నారు. టీటీడీ అన్ని విభాగాల్లో పనిచేసే ప్రతీ ఉద్యోగికి ఈ నేమ్ బ్యాడ్జ్ త్వరలోనే ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తామన్నారు.

# సభ్యత్వంలో టీడీపీ రికార్డ్...



**విజయవాడ, డిసెంబర్ 16, పెన్ పవర్:** సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించింది. తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డు సృష్టించింది. 73 లక్షలకు పైగా సభ్యత్వ నమోదు జరిగింది. ఒక ప్రాంతీయ పార్టీ ఈ స్థాయిలో సభ్యత్వ నమోదు పూర్తి చేయడం రికార్డు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సారాధ్యంలో టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా జట్టు స్పీడ్ తో ముందుకు సాగింది. పార్టీ స్థాపించిన 43 ఏళ్లలో ఇదివరకు ఎన్నడూ లేని విధంగా అతి తక్కువ సమయంలోనే సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిలో జరగడం విశేషం. అక్టోబర్ 26న సభ్యత్వ నమోదు ప్రారంభం అయింది. ఈ స్వల్ప వ్యవధిలోనే 73 లక్షల సభ్యత్వ నమోదు జరగడం నిజంగా రికార్డ్ బ్రేక్. అధికారంతో సంబంధం లేకుండా తెలుగుజాతి ప్రయోజనాల కోసం 43 ఏళ్లుగా అవిశ్రాంతంగా శ్రమిస్తున్న పార్టీ తెలుగుదేశం. ప్రాంతీయ పార్టీగా ఆవిర్భవించి జాతీయస్థాయిలో తమ ఉనికి చాటుకుంటుంది. అధునాతన విధానాలతో దేశంలోని ఇతర ప్రాంతీయ పార్టీలకు ఆదర్శంగా నిలుస్తోంది. టాప్ 5లో రాజంపేట, నెల్లూరు సిటీ, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు ఉన్నాయి.సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. నారా లోకేష్ నేతృత్వంలో సభ్యత్వ కార్యక్రమం జరుగుతోంది.సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. అక్టోబర్ 26న సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కాగా.. నేటికి 73 లక్షలకు చేరింది. సభ్యత్వాల నమోదుపై పార్టీ కేంద్ర కార్యాలయంలో నేతలతో చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. నారా లోకేష్ నేతృత్వంలో సభ్యత్వ కార్యక్రమం జరుగుతోంది.సభ్యత్వ నమోదు అంశాలను ఆ విభాగ ప్రతినిధులు చంద్రబాబుకు వివరించారు. నేటికి దాదాపు 73 లక్షల మంది సభ్యత్వం తీసుకోగా..ఇందులో 85 వేల మంది తెలంగాణ రాష్ట్రం నుంచి పొందారు. ఇప్పటి వరకు జరిగిన నమోదులో 54 శాతం మంది కొత్త వారు సభ్యత్వం తీసుకున్నారుసభ్యత్వ నమోదులో 1.18 లక్షలతో రాజంపేట మొదటి స్థానంలో ఉండగా, నెల్లూరు సిటీలో 1.06 లక్షలు, కుప్పంలో 1.04 లక్షలు, పాలకొల్లులో 1.02 లక్షలు, మంగళగిరిలో 90 వేల సభ్యత్వాలు నమోదయ్యాయి. సభ్యత్వ కార్యక్రమంపై చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు.సభ్యత్వ కార్యక్రమంతో పార్టీ బలమైన కార్యకర్తల ఆర్మీని తయారు చేస్తామని చంద్రబాబు అన్నారు. ప్రతి నలుగురిలో ఒకరు తెలుగుదేశం సభ్యత్వం పొందే పరిస్థితి రావాలన్నారు. సభ్యత్వ నమోదుపై ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు సమీక్షించారు. సంతోషం వ్యక్తం చేశారు. కష్టపడి పని చేసిన నేతలను అభినందించారు. కేడర్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదు తో బలమైన టిడిపి ఆర్మీ ని తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారికి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా చేయూతనందిస్తామని చెప్పుకొచ్చారు. మొత్తానికి అయితే ఇండియన్ పొలిటికల్ హిస్టరీలో సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీది ప్రత్యేక స్థానం.తెలుగుదేశం కార్యకర్తలకు సంక్షేమం అందించడంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా ఎంపవర్ చేసే కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారుకష్టపడి పని చేసిన వారికి మెరిట్ పద్దతిలో పదవులు ఇవ్వడంతో పాటు.. ఆయా కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టే కార్యక్రమం పార్టీలో అన్ని స్థాయిలో జరుగుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీకి చెందిన ఇతర విభాగాల పని తీరుపైనా చంద్రబాబు సమీక్షించారు.

# సెకండ్ లెవెల్ ఫ్లై ఓవర్ పనులు పరిశీలించిన జీహెచ్ఎంసి కమిషనర్

**హైదరాబాద్:పెన్ పవర్:** గచ్చిబౌలి నుండి కొండ పూర్ చేపట్టి శిల్ప లె ఔట్ సెకండ్ లెవెల్ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను జి హెచ్ ఎం సి కమిషనర్ ఇలంబరీది పరిశీలించారు. సర్వీస్ రోడ్డు కు సంభందించిన భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. భూసేకరణ లో ప్రభుత్వ పాఠశాల భవనం కొంత మేరకు కొల్పోతున్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సి యస్ ఆర్ పద్ధతిలో భవన నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని జోనల్ కమీషనర్ కు ఆదేశాలు జారీ చేసారు.విద్యార్థులకు రోడ్డు కు ఇరువైపులా దాటి వెల్లె సందర్భంలో ప్రమాదాలు సంభవించకుండా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదన లు సిద్ధం చేయాలని అన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను నిర్దేశించిన కాలవ్యవధిలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచిం,ఆనే.కమిషనర్ వెంట ప్రాజెక్టు సి ఈ దేవానంద్, శేరికింగం పల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, యస్ ఈ శంకర్ నాయక్, డి సి ముకుందా రెడ్డి తీ ఈ ఈ హరీష్, నాయకు టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సచిన్ వీడియోలు చూసి నేర్చుకో.. కోహ్లీకి సునీల్ గవాస్కర్ సలహా



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆఫ్-స్టంప్ వెలుపల పడుతున్న బంతులను వెంటాడి మరోసారి తన వికెట్ పారేసుకున్నాడు. మరోసారి తన బలహీనతను బయట పెట్టి టీమిండియాకు కష్టాల్లో పడేశాడు. ఆఫ్-స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతులను హిట్ చేయాలని చూస్తూ.. కీపర్ లేదా స్లిప్ క్యాచ్ ఔట్ అవ్వడం తరచూ చూస్తూనే ఉంటాం. అతని మైనస్ పాయింట్ పూర్తిగా బౌలర్లు పసిగట్టారు. తాజాగా గబ్బాలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్ లో సోమవారం (డిసెంబర్ 16) కోహ్లీ ఇదే సీన్ రిపీట్ చేశాడు.

ఇన్నింగ్స్ 8వ ఓవర్ రెండో బంతిని జోష్ హాజిల్‌వుడ్ ఆఫ్ స్టంప్ కు దూరంగా విసిరాడు. 5వ స్టంప్ పడ్డ బంతిని ఆడే క్రమంలో బంతి కోహ్లీ బ్యాట్‌కు ఎడ్జ్ అయి నేరుగా కీపర్ అలెక్స్ క్యారీ చేతిలోకి వెళ్లింది. దీంతో 3 పరుగులకే కింగ్ పెవిలియన్ కు చేరాడు. కోహ్లీ బలహీనతను గ్రహించిన టీమిండియా దిగ్గజ బ్యాటర్ సునీల్ గవాస్కర్ విలువైన సలహా ఇచ్చాడు. సచిన్ ఆస్ట్రేలియాపై గతంలో తన బలహీనతను ఎలా అధిగమించాడో కోహ్లీ ఆ వీడియో చూసి ఫామ్ లోకి రావాలని నేర్చుకోవాలని సూచించాడు.

"ఈ టెస్ట్ మ్యాచ్‌లో మరో ఇన్నింగ్స్ ఉంది. ఆ తర్వాత రెండు టెస్టులు ఉన్నాయి. విరాట్‌కు పరుగులు చేయడానికి తగినంత సమయం ఉంది. అతను ఈ సిరీస్ లో మూడు సార్లు చాలా మంచి డెలివరీలకు ఔటయ్యాడు. అయితే బ్రిస్బేన్‌లో చెత్త బంతికి ఔటయ్యాడు. కోహ్లీ బంతిని వదిలివేయడంలో విఫలమయ్యాడు". అని కోహ్లీ షాట్ సెలక్షన్ పై గవాస్కర్ తన అభిప్రాయాన్ని తెలిపాడు. "సచిన్ గతంలో ఇలాంటి సమస్యలను ఎదర్కొన్నాడు. సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్‌లో ఆఫ్‌సైడ్‌ను ఆడకూడదని బలంగా నిర్ణయించుకున్నాడు. ఈ కారణంగానే సిడ్నీ టెస్టులో డబుల్ సెంచరీ సాధించాడు. ఆస్ట్రేలియాలో సచిన్ ఆడిన ఈ గొప్ప ఇన్నింగ్స్ వీడియో చూసి విరాట్ స్ఫూర్తిగా తీసుకోవాలని నేను భావిస్తున్నాను". అని గవాస్కర్ కోహ్లీకి సలహా ఇచ్చాడు.మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 4 వికెట్ల నష్టానికి 51 పరుగులు చేసింది. క్రీజ్ లో రాహుల్ (33), రోహిత్ శర్మ (0) ఉన్నారు. ప్రస్తుతం భారత్ 394 పరుగులు వెనకబడి ఉంది. మూడో రోజు వర్షం రావడం టీమిండియాకు కలిసి వచ్చింది. ఆసీస్ పేసర్లు విజృంభించడంతో నాలుగు కీలక వికెట్లను కోల్పోయింది. జైశ్వాల్(4), గిల్(1), కోహ్లీ (3) ,పంత్(9) సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యారు. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 445 పరుగులకు ఆలౌట్ అయింది.

# రూ.11 కోట్ల ప్రైజ్‌మనీపై రూ. 4.67 కోట్ల పన్ను..! నిర్మలమ్మపై నెట్టింట ట్రోల్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో దొమ్మరాజు గుకేశ్ విశ్వవిజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్(చైనా)ను మట్టి కరిపించి ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచాడు. ఈ విజయంతో అతనికి దక్కిన ప్రైజ్‌మనీ అక్షరాలా 11 కోట్ల రూపాయలు. మరి ఇంతే మొత్తం అతనికి చెందుతుందా..! అంటే లేదు. ఈ మొత్తంలో దాదాపు రూ.రూ. 4.67 కోట్లు పన్ను రూపంలో ఆర్థిక శాఖ ఖజానాకు వెళు _న్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

రూ.11 కోట్ల ప్రైజ్‌మనీలో రూ. 4.67 కోట్లు పన్ను అంటే.. దాదాపు 40 శాతంపైనే. ఇదే నెటిజన్లకు ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. గుకేశ్ ప్రైజ్‌మనీపై పడే 'ట్యాక్స్' విషయంపై గత రెండ్రోజులుగా నెట్టింట తీవ్ర చర్చ జరుగుతోంది. "గెలిచింది గుకేశ్ కాదు.. కేంద్ర ఆర్థిక శాఖ" అని కొందరు కామెంట్లు పెడుతుంటే.. కష్టార్జితాన్ని నిర్మలా సీతారామన్ ఇలా దోచేస్తున్నారంటూ.. మరికొందరు కేంద్ర ఆర్థికమంత్రిపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

**ఇంతకీ గుకేశ్ ఎంత ట్యాక్స్ కట్టాలంటే..!**

అతని ప్రైజ్‌మనీ దాదాపు రూ. 11కోట్లు కావున గుకేశ్ 30శాతం ట్యాక్స్ స్లాబ్ కిందకు వస్తాడు. ఆదాయపు పన్ను శాఖ కాలిక్యులేటర్ ప్రకారం, ఆ పన్ను మొత్తం సుమారు రూ. 3కోట్ల 28లక్షలు. దీనికి సర్‌ఛార్జ్.. రూ. కోటి 30 లక్షలు. ఈ మొత్తానికి సెస్ కలుపుకుంటే దాదాపు రూ. 4.67 కోట్ల వరకు ఆర్థిక శాఖకు వెళ్తున్నట్లు నివేదికలు చెప్తున్నాయి. దేశంలో అధిక పన్నులపై గత కొంతకాలంగా విపరీతంగా చర్చలు జరుగుతున్న సమయంలో.. గుకేశ్ ప్రైజ్‌మనీ ట్యాక్స్ మరింత చర్చనీయాంశం అవుతోంది.

# ముగిసిన మూడో రోజు ఆట.. టీమిండియాను కాపాడిన వర్షం



**హైదరాబాద్ పెన్ పవర్:** బ్రిస్బేన్ వేదికగా గబ్బాలో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న మూడో టెస్ట్ మూడో రోజు ఆట ముగిసింది. రెండో రోజు పూర్తిగా ఆట జరగగా.. మూడో రోజు వర్షం అంతరాయం కలిగించింది. ఆట మధ్యలో పలుమార్లు వర్షం రావడం అభిమానులతో పాటు ఆటగాళ్లకు విసుగు తెప్పించింది. దీంతో కేవలం 30 ఓవర్ల ఆట కూడా జరగలేదు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 4 వికెట్ల నష్టానికి 51 పరుగులు చేసింది. క్రీజ్ లో రాహుల్ (33), రోహిత్ శర్మ (0) ఉన్నారు.ప్రస్తుతం భారత్ 394 పరుగులు వెనకబడి ఉంది. మూడో రోజు వర్షం రావడం టీమిండియాకు కలిసి వచ్చింది. ఆసీస్ పేసర్లు విజృంభించడంతో నాలుగు కీలక వికెట్లను కోల్పోయింది. జైశ్వాల్(4), గిల్(1), కోహ్లీ (3) ,పంత్(9) సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యారు. ఈ దశలో భారత్ ఫాలో ఆన్ ఆడుతుందేమో అనిపించింది. అయితే వర్షం అంతరాయం కలిగించడంతో ఈ మ్యాచ్ డ్రా చేసుకునే అవకాశం భారత జట్టుకు కలిగింది. ఆస్ట్రేలియా బౌలర్లలో స్టార్క్ రెండు వికెట్లు తీసుకోగా.. హేజల్ వుడ్, కమ్మిన్స్ తలో వికెట్ తీసుకున్నారు. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 445 పరుగులకు ఆలౌట్ అయింది. 7 వికెట్ల నష్టానికి 405 పరుగులతో మూడో రోజు ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా మరో 40 జోడించింది. క్యారీ 70 పరుగులు చేశాడు. అంతకముందు తొలి రోజు ఆస్ట్రేలియా బ్యాటర్లు ట్రావిస్ హెడ్ (152), స్టీవ్ స్మిత్ (101) సెంచరీలు చేసి ఆస్ట్రేలియా భారీ స్కోర్ అందించారు.



# హాట్ డ్రెస్సుతో హీటెక్కిస్తున్న పూజా హెగ్డే..!

**హైదరాబాద్ పెన్ పవర్:** టాలీవుడ్ హీరోయిన్లలో టాప్ హీరోయిన్ గా కొనసాగుతున్న పూజా హెగ్డే గురించి అందరికీ తెలిసిందే. తన అందం అభినయంతో అద్భుతమైన అవకాశాలు దక్కించుకుంటున్న ఈ ముద్దుగమ్మ వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా గడుపుతోంది. ఈ మధ్య ఈ ముద్దుగుమ్మకు వరుసగా ఫ్లాప్ లు ఎదురవుతున్న అవేమీ పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోతోంది. తెలుగుతో పాటు తమిళ హిందీ చిత్రాల్లో నటిస్తున్న ఈమె.. ప్రస్తుతం క్రేజీ ప్రాజెక్టుల్లో ఛాన్సులు దక్కించుకుంది. ఇటీవలే పూజా హెగ్డే సల్మాన్ ఖాన్ సరసన నటించిన కిసీ కా భాయ్ కిసీ కా జాన్ చిత్రంలో నటించింది. అయితే ఈ సినిమా భారీ డిజాస్టర్ గా నిలిచింది. ఓ వైపు సినిమాల్లో బిజీగా గడుపుతూనే మరోవైపు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటున్నారు. తనకు సంబంధించిన పర్సనల్ తో పాటు ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల వేదికగా అభిమానలతో పంచుకుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ చేసిన ఇన్ స్టా వేదికగా కొన్ని ఫొటోలను షేర్ చేసింది. అందులో రెడ్ కలర్ డ్రెస్సు వేసుకొని చాలా హాట్ గా కనిపిస్తోంది. నడుము ఒంపుసొంపులతో పాటు ఎద ఎత్తులను కూడా చూపిస్తోంది. సైడ్ స్లిట్ కట్ లో ఉన్న ఈ డ్రెస్సు లో పూజా అందాలను చూస్తే దిమ్మ తిరిగిపోవాల్సిందే. థైస్ అందాలతో పాటు నడుము అందాలను ఎద అందాలను చూపిస్తోంది. హాట్ హాట్ లుక్స్ ఇస్తూ కుర్రకారు గుండెల్లో హీటు పుట్టిస్తోంది.ఈ ఫొటోలు చూసిన అభిమానులు అంతా పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. పూజా ఫ్యాన్స్ లైకులు షేర్లు కామెంట్లతో తెగ రచ్చ చేస్తున్నారు. చాలా హాట్ గా ఉన్నావు క్యూట్ బ్యూటీ అంటూ చెప్పుకొస్తున్నారు. పూజా ఈ ఫొటోలు షేర్ చేసిన కాసేపట్లోనే నెట్టింట వైరల్ గా మారాయి.

# పట్టు చీరలో సంయుక్త.. సో గోర్జియస్ గురూ!

మాలీవుడ్ బ్యూటీ సంయుక్త మీనన్ కు టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా మంచి ఫేమ్ సంపాదించుకున్నారు. తనకంటూ ప్రత్యేక ఫ్యాన్ బేస్ ను సొంతం చేసుకున్నారు. వరుస హిట్స్ అందుకోవడం వల్ల గోల్డెన్ బ్యూటీ అనే ట్యాగ్ ను దక్కించుకున్నారు.మాలీవుడ్ మూవీ పాప్ కార్న్ తో సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు.. ఆ తర్వాత వరుస చిత్రాల్లో నటించారు. తన యాక్టింగ్ తో అందరినీ మెప్పించారు. మూడేళ్ల క్రితం ఎరిడ చిత్రంతో కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత ఏడాది తెలుగు సినీ ప్రియులకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భీమ్లా నాయక్ మూవీతో పలకరించారు సంయుక్త.అందులో టాలీవుడ్ హల్క్ రానా భార్యగా కనిపించి మెప్పించారు. తన అందం, అభినయంతో అలరించారు. ఆ తర్వాత నందమూరి కళ్యాణ్ బింబిసారలో హీరోయిన్ గా ఛాన్స్ కొట్టేశారు. ఆ సినిమాతో మంచి హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. అదే ఏడాది గాలిపట -2 మూవీతో శాండల్ వుడ్ లోకి కూడా సంయుక్త ఎంట్రీ ఇచ్చారు.ఇక బింబిసార హిట్ తో తెలుగులో వరుస అవకాశాలు అందుకున్నారు. సార్ మూవీతో ఆమె కెరీర్ మలుపు తిరిగిందనే చెప్పాలి. అందులో తన నటనతో ఫిదా చేశారు. ఆ తర్వాత సాయి దుర్గ తేజ్ విరూపాక్షతో కెరీర్ లోనే ది బెస్ట్ హిట్ ను అందుకున్నారు. అనంతరం డెవిల్ లో నటించినా.. అనుకున్న స్థాయిలో హిట్ సాధించలేకపోయారు.ఇప్పుడు చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. యంగ్ హీరో నిఖిల్ తో స్వయంభూ సినిమా చేస్తున్నారు. శర్వానంద్, బెల్లంకొండ శ్రీనివాస్ తో చెరో చిత్రంలో యాక్ట్ చేస్తున్నారు. వాటితో పాటు మరికొన్ని మూవీలను లైన్ లో పెట్టినట్లు తెలుస్తోంది. అయితే సినిమాలతో బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటారు.ఎప్పటికప్పుడు పర్సనల్ తోపాటు కెరీర్ విషయాలను షేర్ చేసుకుంటూ ఉంటారు. కొత్త కొత్త పిక్స్ ను పోస్ట్ చేస్తుంటారు. ఎక్కువగా చీరల్లో దిగిన ఫోటోస్ ను షేర్ చేస్తుంటారు. ట్రెడిషనల్ గా కనిపిస్తూనే మాయ చేస్తుంటారు. సింపుల్ అండ్ ప్లెయిన్ శారీస్ లో ఎక్కువగా ఫోటో షూట్ చేసి తన ఫ్యాన్స్ కు ట్రీట్స్ ఇస్తుంటారు అమ్మడు.తాజాగా కొత్త పిక్స్ ను షేర్ చేశారు. బనారస్ చీరలో అందాలు ఆరబోశారు. హెయిర్ లీవ్ చేసుకుని రకరకాల పోజులు ఇచ్చారు. సింపుల్ మేకప్ తో అందరినీ ఫ్లాట్ చేశారు. తన నవ్వు, చూపుతో మైండ్ బ్లాక్ చేశారు. సంయుక్త పిక్స్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతుండగా.. ఫోటోలు చాలా బాగున్నాయని నెటిజన్లు చెబుతున్నారు. లైకులు కొడుతూ షేర్ చేస్తున్నారు. సో గోర్జియస్ సంయుక్త మేడం జీ అంటూ కామెంట్లు పెడుతున్నారు.



# కృతి ఖర్బందా యొక్క ఆకర్షణీయమైన క్లిక్‌లు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com